



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 16, ఫిబ్రవరి 2026


# మైరా మురిపెంలో.. పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు

- ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యటన
- తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు
- వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం

2 లో..




**ఖమ్మం , సూర్య బ్యూరో :** మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

## మధిర మృత్యుంజయ స్వామి సన్నిధిలో గోత్రనామాలతో అర్చన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ముఖ్యమంత్రి, మంత్రుల పేరిట డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక పూజలు



2 లో..

## ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ దంపతులు



2 లో..

## కొత్తగూడెం మేయర్ పదవి సిపిఐ కి ఇక లాంఛన ప్రాయమే

- కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య  మధ్య కుదిరిన ఒప్పందం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే కుదిరిన ఒప్పందం
- కాంగ్రెస్ లో చేరిన ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు



2 లో..

# నమ్ముకున్నోళ్ళు మోసం చేశారు....?



- 54 వ డివిజన్ లో జరిగిన హైడ్రామా
- సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థికి చేదు అనుభవం

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) - కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం 54 డివిజన్లో హైడ్రామా నెలకొంది. దొంగల చేతికి తాళాలు ఇచ్చారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నమ్ముకున్నోళ్లు మోసం చేయడమే కాకుండా డివిజన్ల లోని ఓటర్లకు డబ్బులు సక్రమంగా అందించలేదన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. 54 డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష స్వయంగా ఎంపిక చేసిన అభ్యర్థి పల్లపోతు భాగ్యలక్ష్మి ని బరిలో దింపటమే కాకుండా ఆ ఇరువురు నేతలు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

2 లో..

# మైరా మురిపెంలో.. పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు



**తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులు**

మంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

**బెండాలపాడు వీరభద్రుడికి నీరాజనం**

పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడులోని పల్లెర్లబావి శ్రీ వీరభద్రస్వామి వారిని మంత్రి దంపతులు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి దంపతులతో పాటు చిన్నారి మైరాకు అర్చకులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరభద్రుడి సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొన్నారు.

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..**

దర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం మేయర్ పదవి సిపిఐ కి ఇక లాంఛన ప్రాయమే...



కొత్తగూడెం సూర్య, ( మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని సిపిఐ పార్టీ కైవసం చేసుకొనుంది. 60 డివిజన్లకు జరుగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కు 22 మంది కార్పొరేటర్లు విజయం సాధించగా, సిపిఐ పార్టీకి 22 మంది కార్పొరేటర్లు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీకి 8 మంది, స్వతంత్రులు ఆరుగురు, సిపిఎం కి ఒకరు, బిజెపి నుంచి ఒకరు విజయం సాధించారు. ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఎన్నికల కౌంటింగ్ ఆయన దగ్గర నుండి కార్పొరేషన్ మేయర్ పదవి ఏ పార్టీకి దక్కుతుందోనన్న ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే మొదటి నుండి కాంగ్రెస్, సిపిఐ పార్టీలు పొత్తులో ఎన్నికల్లో పోటీ చేస్తాయని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. పొత్తులో పోటీ చేసే విషయంపై రెండు పార్టీల నాయకులు ఒక అంగీకారానికి వచ్చినప్పటికీ ఏ డివిజన్ ఏ పార్టీకి కేటాయించాలని అంశంపై విభేదాలు తలెత్తాయి . దీంతో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు తమ తమ అభ్యర్థులను 60 డివిజన్లో ఎన్నికల బరిలోకి దింపాయి. ఈ రెండు పార్టీలతోపాటు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ సైతం అన్ని డివిజన్ల నుంచి తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించింది. కాంగ్రెస్, సిపిఎం పార్టీ మాత్రం పొత్తులో పాల్గొన్నాయి. సిపిఐ పార్టీతో టిడిపి కూడా పొత్తులో పాల్గొంది. భారతీయ జనతా పార్టీ ఒంటరిగానే పోటీ చేయగా, మరికొన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అభ్యర్థులు కూడా ఎన్నికల బరిలో దిగారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ పార్టీలో 22 మంది కార్పొరేటర్ల చొప్పున గెలుపొందారు. ఇకపోతే మేయర్ సీటు రెండు పార్టీలు ప్రతిష్టగా తీసుకున్నాయి. మేయర్ కుర్చీ తమకంటే తమ కంటూ రెండు రోజులు పాటు చర్చలు జరిగాయి. చివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్వయంగా ఆహ్వానించి చర్చలు జరిపారు. ఈ చర్చలు ఒక కొలిక్కి రావడంతో మేయర్ స్థానం సిపిఐ పార్టీకి దక్కినట్లయితే. కొత్తగూడెం మున్సిపల్ మేయర్ పదవిని ఎస్టీ జనరల్ కు కేటాయించడం జరిగిన విషయం పాఠకులకు విధితమే. సిపిఐ పార్టీ తరపునుంచి 20, 52 డివిజన్లలో కార్పొరేటర్ గెలిచిన అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో సిపిఐ పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ మేయర్ గా కాంగ్రెస్ పార్టీ ఏ డివిజన్ కార్పొరేటర్ ను ఎంపిక చేయనుందో వేచి చూడాల్సిందే.

# మధిర మృత్యుంజయ స్వామి సన్నిధిలో గోత్రనామాలతో అర్చన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం , సూర్య బ్యూరో

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన సతీమణి నందినితో కలిసి మధిరలోని గంగా పార్వతీ సమేత శ్రీ మృత్యుంజయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఘట్టంగా, స్వామివారి గర్భాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, అలాగే రాష్ట్ర మంత్రివర్గంలోని కేబినెట్ మంత్రుల పేరిట వారి వారి గోత్రనామాలతో భట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేక అర్చన చేయించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని, పాలకవర్గంపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని వారు ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు.

**పూర్ణకుంభంతో ఘన స్వాగతం**

వైరా నది తీరాన కొలువై ఉన్న మృత్యుంజయ స్వామి ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ఆశీర్వచనాలు పలికి గర్భాలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం దంపతులు స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వేద ఆశీర్వచనం..**

పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మండపంలో అర్చకులు డిప్యూటీ సీఎం దంపతులకు వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి పురస్కరించుకొని మధిరలో భక్తులకు కల్పించిన సౌకర్యాలను కూడా ఈ సందర్భంగా ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు



## ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం , సూర్య బ్యూరో**

పరమశివుడి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రార్థించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ తన సతీమణి మాధవి తో కలిసి ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వామివారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లాలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, కూడలి జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని భక్తులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దైవ దర్శనం కోసం క్యూలైన్ లో ఉన్న భక్తులకు కలెక్టర్ దంపతులు పండ్లను పంపిణీ చేశారు. స్వామి వారి దర్శనం వేగంగా జరిగే లాగ చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, వైద్యసేవలు, పరిసరాల పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ఆలయంకు వచ్చే రహదారులలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌళిక సదుపాయాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించి, స్వామి వారి శేషవస్త్రాములు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# నమ్ముకున్నోళ్ళు మోసం చేశారు...?

అయితే ఆ డివిజన్లో సిపిఐ అభ్యర్థి విజయం ఖాయమని సిపిఐ పార్టీ శ్రేణులతో పాటు పరిశీలకులు కూడా అంచనా వేయటమే కాకుండా ప్రచారం కూడా చేశారు. చీటికిమాటికి ఆ డివిజన్లోని కొంతమంది పెద్దలు ఎమ్మెల్యే కూనంనేని , జిల్లా కార్యదర్శి సాబీర్ పాష పార్టీ అభ్యర్థిని తామే గెలిపించుకుని తీసుకొస్తామని ప్రగల్భాలు పలికారు. నాయకులు ముందు మాటలు చెప్పిన విధంగా అభ్యర్థికి అనుకూలంగా కాకుండా ప్రత్యర్థి పార్టీకి అనుకూలంగా పనిచేశారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నమ్ముకున్నోళ్లే మోసం చేశారన్న సిపిఐ పార్టీ కిందిస్థాయి కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఆవేదన చెందుతున్నారు. గత రెండేళ్లుగా ఎమ్మెల్యే, జిల్లా పార్టీతొ కలిసి మెలిసి తిరగడంతో ఆ మహా మాయగాళ్లు చెప్పిన మాటలు నమ్మిన అభ్యర్థి తో పాటు పార్టీ శ్రేణులు కూడా అవాక్కయ్యారని తెలుస్తోంది. పైసల కోసం పార్టీలు మారుస్తారని?, ఫోటోలకు ఫోజులిస్తారని ఇస్తారని? కానీ పని మాత్రం చేయరు అన్న నానుడి కూడా ఆ డివిజన్లోని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సిపిఐ పార్టీ అభ్యర్థిల విజయం కోసం పార్టీ అధినాయకత్వం తో పాటు అగ్రశ్రేణి నాయకులు, యావత్ పార్టీ శ్రేణులు,యువత సైతం అహర్నిశలు కష్టపడి పనిచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ క్రమంలోనే 22 డివిజన్లలో సిపిఐ పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించారు. అయితే కేవలం 54 డివిజన్ లో మాత్రం పార్టీ అభ్యర్థిని తామే గెలిపిస్తామంటూ ప్రగల్భాలు పలికిన నాయకులు కొంతమంది మనస్ఫూర్తిగా పనిచేయకపోవడం వల్లనే ఓటమి పాలైందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా 54 డివిజన్లో జరిగిన హై డ్రామా సిపిఐ అభ్యర్థితో పాటు పార్టీ శ్రేణులు అభిమానులను సైతం కలవరపరుస్తోంది. ఎట్టకేలకు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థికి చేదు అనుభవం ఎదురుకాక తప్ప లేదని చెప్పక తప్పదు.

# సింగరేణి కార్మికోద్యమ పితామహుడు
# దేవూరి శేషగిరిరావు 78వ వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన ఏఐటీయూసీ నాయకులు



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం ఏఐటీయూసీ కేంద్ర కార్యాలయం శేషగిరి భవన్ లో ఆదివారం యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ సింగరేణి కార్మికోద్యమ పితామహుడు దేవూరి శేషగిరిరావు వీరోచిత పోరాటాన్ని స్మరించుకుంటూ మాట్లాడారు.సింగరేణి విప్లవ కెరటం శేషగిరిరావు అమరత్వానికి 78 ఏళ్లు నిజాం పాలకుల గుండెల్లో నిదురపోయిన గెరిల్లా యోధుడనీ కార్మిక గొంతుక కోసం ప్రాణాలర్పించిన పోరాట పటిమ గల మహానాయకుడని కొనియాడారు. కొత్తగూడెం సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికుల రక్తం చిందిస్తున్న కాంట్రాక్టర్ల దోపిడీపై, రజాకార్ల అరాచకాలపై గర్జించిన సింహం,కామ్రేడ్ శేషగిరిరావనీ అణిచివేత ఎక్కడ ఉంటే అక్కడ తిరుగుబాటు జెండా ఎగురవేసిన ఆయన, నాడు కమ్యూనిస్టు దిగ్గజాలైన మగ్దూం మొహియుద్దీన్, రాజ్ బహదూర్ గౌర్ వంటి నాయకులతో భుజం కలిపి సింగరేణి కార్మికుల పక్షాన నిలిచారన్నారు.అజ్ఞాతం నుండే ఉద్యమ నిర్మాణం చేశారని, 1935లోనే 'సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్' స్థాపించి, కార్మికులను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత శేషగిరిరావుదన్నారు. నిజాం పోలీసుల కళ్ళుగప్పి కొత్తగూడెం అడవుల్లో అజ్ఞాతవాసం చేస్తూనే యూనియన్ కార్యకలాపాలను నడిపించారన్నారు . 1947లో చంచల్‌గూడ జైలు శిక్ష అనుభవించినా, విడుదలయ్యాక ఆయన పోరాట పంథా మారలేదనీ. గెరిల్లా దళ నాయకుడిగా అవతారమెత్తి, పది మందితో కూడిన చిన్న చిన్న బృందాలను ఏర్పాటు చేసి నిజాం సర్కారుకు కంటిమీద కునుకు లేకుండా చేశారనీ గుర్తుచేశారు.తుమ్మలచెరువు వద్ద వీరోచిత పోరాటం చేసి 1948 ఫిబ్రవరి 15న వీరమరణం పొందారన్నారు.ఒక కీలక మిషన్ కోసం గోదావరి నది దాటి నెల్లిపాక మీదుగా తుమ్మలచెరువు ప్రాంతానికి వెళ్తుండగా, నిజాం పోలీసులు వీరిని చుట్టుముట్టారు. లొంగిపోవడమనే మాటే ఎరుగని ఆ వీరుడు తన సహచరులు ఒంటెద్దు రంగయ్య, కంగాల పాపయ్యలతో కలిసి చివరి శ్వాస వరకు పోరాడారనీ తెలిపారు. పోలీసుల తూటాలకు ఎదురొడ్డి నిలిచి, ఆ ముగ్గురు యోధులు అక్కడికక్కడే నేలకొరిగారనీ.సింగరేణి కార్మికుల హక్కుల కోసం, తెలంగాణ విముక్తి కోసం శేషగిరిరావు చేసిన త్యాగం చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం ప్రాంత ప్రజలు, కార్మిక లోకం ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,నాయకులు అన్నెం లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, గోపి,మండల రాజు,సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, మధుకృష్ణ, కమల్, నితిన్, రాము, నాగయ్య, నరేష్, సత్యనారాయణ, గోనె సురేష్,మురళి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ ) – కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సే వలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న ఐటీడీఏ పీవో ,సబ్ కలెక్టర్ దంపతులు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ ) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బూర్గంపాడు మండలం మోతే పట్టి నగర్ లోని మోతే శ్రీ వీరభద్ర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు ,సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట దర్శించుకున్నారు.ఆదివారం మోతే గడ్డ శ్రీ వీరభద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట కు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మరియు సబ్ కలెక్టర్ ఓం నమశ్శివాయ నమః ఆలయ పరిసరాలు పరిశీలించి వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని అతి పేరెన్నిక గన్న గోదావరి నది మధ్యలో ఉన్న మోతే గడ్డ వీరభద్ర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ దేవస్థానమును అభివృద్ధి పరిచి ప్రతినిత్యం భక్తులు వచ్చే స్వామివారిని దర్శించుకునేలా సంబంధిత అధికారులు కృషిచేయాలని, ఈ దేవాలయము పర్యాటకులకు సరదాగా విహరించడానికి చాలా అనుకూలంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం వి ప్రసాద్, ఎంపీవో బాలయ్య, డిటి సమ్మయ్య, ఆర్ఐ వీర్రాజు, దేవస్థానం ఈవో కృష్ణ , వీరభద్ర స్వామి దేవస్థానం పూజారులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛమైన హృదయం తో పవిత్ర రంజాన్ మాసానికి స్వాగతం

– ముఫ్తి అబ్దుల్ మతీన్.



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–వరాల వసంతం, హృదయాల ప్రక్షాళన మాసం రంజాన్ మాసానికి నిండు హృదయంతో స్వాగతం పలకాలని ముఫ్తీ అబ్దుల్ మతీన్, మౌలానా ఇర్ఫాన్ అన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం జామా మసీద్ లో మసీదు కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ మాసం స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రంజాన్ మాసం లో అల్లాహ్ మనిషి సకల చెడులను దూరం చేసి మంచి మానవతా విలువలు పెంచేందుకు ఉపవాసాల ద్వారా శిక్షణ గరిపే మాసం అని అలాంటి మాసానికి కల్మషం, కపటం, స్వార్థం స్వలాభం వదిలి స్వాగతం పలికాలని కోరారు.ఈ సందర్భంగా షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని వివరించే ఖురాన్ అవతరించది అన్నారు.ఖురాన్ బోధనలకు అనుగుణంగా సమాజం లో మానవతా విలువలు పెంచి శాంతి సామరస్యాల వ్యాపింప చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు ఖమర్, కార్యదర్శి గౌస్ ఖాన్, సలీం, మసూద్, జానీ, గౌస్ బాయ్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– గిరిజన బంజారా ఆరాధ్య దైవం,సామాజిక సంస్కర్త, సంఘసంస్కర్త, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలం బాపూజీ తండా గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక తండా గ్రామ పెద్దలు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి, అనంతరం జరిగిన సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ యొక్క సేవలను కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ గిరిజన జాతిని ఏకతాటిపై తెచ్చేందుకు అనేక సంస్కరణలు చేశారు, వలసవాదులుగా ఉన్న గిరిజనులను తండాలుగా గ్రామాలను నిర్మించుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగించాలని సూచించారు,అలాగే బంజారా ప్రజలు సేవా దృక్పథంతో ఉండాలని,పేదలకు పట్టెడు అన్నం అందే విధంగా ప్రయత్నం చేయాలని,దాహార్తి తీర్చేందుకు మంచినీళ్లు అందించాలని, గమ్యం తెలియని వారికి గమ్యం చేరే విధంగా మార్గం చూపించాలని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందే విధంగా కృషి చేయాలని బోధించేవారు. బంజారా సంఘసంస్కర్త అయిన సేవలాల్ మహారాజ్ యొక్క ఆశయాలను సాధిస్తామని గిరిజనులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు వాంకుడోత్ కోబల్, సీతారాం, మంంగిలాల్, రాజ్ కుమార్, రాజా, బాల,మంగీత్య మరియు గ్రామ పెద్దలు వాంకుడోత్ పంతులు నాయక్, సామ్యా నాయక్, జరుపుల శంకర్ నాయక్, వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అశ్వాపురంలో రక్తరంజిత దాడి!

- యాక్సిడెంట్ ముసుగులో దాచిన నేరమా?
- అశ్వాపురంలో కొట్టి... బూర్గంపాడులో పడేసారా?
- ప్రైవేట్ అంబులెన్స్‌కు కాల్ చేసింది ఎవరు?
- ప్రాణాలతో పోరాడుతున్న యశ్వంత్... ఖమ్మంకు తరలింపు!




అశ్వాపురం, సూర్య( మేజర్ న్యూస్) – మండలాన్ని కుదిపేసిన శనివారం అర్ధరాత్రి దాడి ఘటన ఇప్పుడు రెండు మండలాల పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. ద్విచక్ర వాహనంపై అశ్వాపురం మండల పరిధిలో ఓ గ్రామానికి వచ్చిన యువకుడు పై దాడి చేసి మోతే ప్రాంతంలో రోడ్డుమీద పడవేసి వాహన ప్రమాదంగా చిత్తకరించారా? తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న యువకుడిని సంఘటనా స్థలం నుంచి తరలించి బూర్గంపాడు మండల పరిధిలో రోడ్డుపక్కన పడేసినట్లు బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. అయితే గాయాల స్వభావం చూస్తే ఇది సాధారణ యాక్సిడెంట్ కాదని స్పష్టమవుతోందని ప్రజల్లో చర్చ.ప్రాథమిక సమాచారం మేరకు బాధితుడు ఆంధ్ర ప్రాంతానికి చెందినవాడిగా, తోటపల్లి గ్రామ సమీపంలో గన్నవరానికి చెందిన యశ్వంత్‌గా గుర్తించినట్లు సమాచారం. అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడాల్సి ఉంది.ఇక్కడే అసలు మిస్టరీ మొదలవుతోంది.ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్ కోసం ఫోన్ చేసింది ఎవరు? ఘటన జరిగిన వెంటనే ఎవరు సమన్వయం చేశారు? ముందుగా ఏ ఆసుపత్రికి తీసుకెళ్లారు? యాక్సిడెంట్ కథనం ఎక్కడి నుంచి మొదలైంది? తీవ్ర గాయాల నేపథ్యంలో యువకుడిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రాణాపాయం నుంచి బయటపడతాడా? అన్న ఆందోళన కుటుంబ సభ్యుల్లో నెలకొంది.నేరం అశ్వాపురం పరిధిలో జరిగి, బాధితుడు బూర్గంపాడు పరిధిలో లభించడం రెండు మండలాల పోలీస్ అధికారులకు ప్రశ్నార్థకంగా మారింది. కేసు నమోదు బాధ్యత ఎవరిది? అశ్వాపురం పోలీసులు ముందడుగు వేయాలా? లేక బూర్గంపాడు ఎస్సై స్పందించాలా? అన్నది స్పష్టత కోరుతోంది.ఇది సాధారణ గొడవా? ముందస్తు పథకం ప్రకారం చేసిన దాడినా? యాక్సిడెంట్ ముసుగులో నేరాన్ని మాయ చేయాలన్న ప్రయత్నమా? అన్న కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరపాలని దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## టేకులపల్లిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–శివ నామస్మరణతో టేకులపల్లి మండలంలోని టేకులపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో సోమలింగేశ్వర స్వామి,కొండగులబోడు గుట్టపై వెలిసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, గంగారం పంచాయతీ సిద్ధారం నందులగుట్ట అడవిలో వెలిసిన సోమలింగేశ్వరస్వామి, కొప్పురాయిలోని శ్రీస్వర్ణలింగేశ్వర మల్లన్న స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవలను ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు, మండల ప్రజలు మహా శివరాత్రి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ భవాని శంకర స్వామి సహిత శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం, పలు ఆలయాల్లో ఆదివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకములు, వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శివాలయాలలో ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు తౌడోజు బిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి నోముల భాస్కరాచారి, ధర్మపురి శ్రీనివాసచారి, కటుకోజ్వాల సురేష్ ,ఉరిమెళ్ళ యాదాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, బౌరోజు బిక్షమయ్య, చిలకమర్రి రామకృష్ణ, నోముల భానుచందర్, పర్వతం ఉపేంద్రచారి, గజ్జెల రామ్మోహనచారి, గుంతోజు కృష్ణ , తౌడోజు వెంకన్న, వజ్రాల బ్రహ్మయ్య, గద్దోజు రమేష్, జూకంటి విరాచారి, తౌడోజు మణికంఠ, టేకులపల్లి బ్రహ్మం గారి దేవాలయ అర్చనలు మంతోజు పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

– సేవాలాల్ స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం పోరాటం



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండలంలోని చుంచుపల్లి గ్రామపంచాయతీ (తండ) పరిధిలో సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది – హెచ్చూరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ పాల్గొని, సేవాలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి మహ భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ స్ఫూర్తితో హక్కుల కోసం సమస్యల పరిష్కారానికి గిరిజనులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ భావితరానికి ఆదర్శప్రాయుడని లంబాడీల జీవనస్థితిగతులు తండాల స్థిర నివాసం సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన గొప్ప యోధుడని, సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించినప్పటికీ ఫిబ్రవరి 15వ తేదీన జయంతి మహోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా చేయకపోవడం బాధాకరమని లంబాడీల మనోభావాలను గౌరవించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ ఆలయం, బంజారా భవన్ నిర్మాణాలకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్మించాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోని 200 కోట్ల నిధులు మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వీరన్న నాయక్, ఋాఖీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్ , హెచ్చూరా జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, సునీల్ నాయక్ , హనుమ నాయక్, నవీన్ నాయక్, న్యాయవాదులు ధరావత్ రాధాకృష్ణ, భూక్యా రాధాకృష్ణ, సక్రు పూర్ణ , కౌసల్య,లక్ష్మి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

– ముఖ్య అతిథిగా పాల్గొన్న నంగారా భేరి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గుండాల మండలంలోని రోళ్ళగడ్డ తండా, నర్సాపురం తండా, గుండాల తండాల ప్రజలు కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రోళ్ళగడ్డ తండా నుండి మొదలై నర్సాపురం తండా, గుండాల తండా మీదుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్దకు చేరుకొని సేవాలాల్ మహారాజ్ జయంతి సభను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా నంగారా భేరి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, బంజారా నాయకుడు వాంకుడోత్ భీకోజీలు మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మణిమాత దంపతులకు జన్మించారని, బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక నాయకుడు, సంస్కృతి పరిరక్షకుడు, మార్గదర్శకుడుగా, బంజారా గిరిజనుల జీవితానికి వెలుగునిచ్చిన గొప్ప సంస్కర్తగా గుర్తింపు పొందారు అని అన్నారు. బంజారా సాంస్కృతిక చరిత్ర, జీవన విధానం, ఆచార సంప్రదాయాలపై ఆయన చూపిన ప్రభావం ఎన్నటికీ మరవలేనిదని తెలిపారు. అదే విధంగా ప్రపంచం నలుమూలల వ్యాపించిన బంజారాలను ఏక తాటిపైకి తెచ్చి వలసలు వెళ్లకుండా స్థిర నివాసులుగా ఉండే విధంగా తండాలను నిర్మించడానికి కృషి చేశారని, ఎడ్ల బండ్ల ద్వారా రవాణా మార్గాన్ని కనుగొని వ్యాపారాలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించారని, సేవాలాల్ మహారాజ్ చూపిన మంచి మార్గంలో నడిచి నలుగురికి సహాయపడాలని, బంజారా జాతి ఖ్యాతిని మరింత పెంచాలని అన్నారు. అనంతరం ర్యాలిగా వెళ్ళి గుండాల తండాలో సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా తండా పెద్దలకు, ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేష్ నాయక్ కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోళ్ళగడ్డ సర్పంచ్ భుక్య మంగమ్మ, గుండాల తండా వార్డు మెంబర్ జాటోత్ వీరన్న, మూడు తండాల పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రక్షణ సువార్త సభలు

– రెండ్రోజులుగా ఆధ్యాత్మిక ఆరాధనలు ప్రార్థనలు

– ఆర్సియం ఫాదర్ జేసు ప్రసాద్, అరుణ్

ఆళ్లపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)–ఆళ్లపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో మండల కేంద్రంలోని శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆర్సిఎం చర్చిప్రక్కన జరిగిన ముగింపు ఐఖ్య రక్షణ సువార్త సభలు రెండ్రోజుల పాటుగా ఆధ్యాత్మిక ఆరాధనలు ప్రార్థనలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని రోమన్ క్యాథలిక్ మిషన్ స్థానిక విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సిద్దెల జేసు ప్రసాద్, గబ్బెట అరుణ్ తెలిపారు.ఈరక్షణ సువార్త సభలకు మండల ఫెలోషిప్ అధ్యక్షులు అశోక్,ఇమ్మానియేల్ ఆంధ్రయ్య,ఖమ్మం జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, డేవిడ్ పుష్పవతి హాజరయ్యారు. అనంతరం ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖపట్నం నుండి గుడ్ మార్నింగ్ హోలీ స్పిరిట్ ప్రే టీమ్ దైవజనులు రాజశేఖర్, విజయ్, సంజయ్ పాల్గొని క్రైస్తవ భక్తులకు వాక్యోపదేశం అందించారు. ఏసుక్రీస్తు నామమున ప్రార్థన చేయడంతో వ్యాధిబాధలు అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తొలగి పోతాయని ఆధ్యాత్మికంగా ప్రార్థనలు సలపాలని బోధించారు. క్రైస్తవులకు దిక్సూచి పునీత పేతురు పౌలు సువార్త ప్రకటన ఎంతో దోహదపడుతుందని సూచించారు.అనంతరం జ్యోతిర్మయి యానిమేటర్ దంపతులు ప్రభాకర్ సులోచన సువార్త గీతాలు గీతాలు ఈనేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని క్రైస్తవ భక్తులకు, ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని ఆలకించారు. ఈ కార్యక్రమంలో ఏసేపు, సత్యం, రామ్మూర్తి, జాన్ విక్టర్, ప్రభుదాస్, పాల్రాజ్, రామ్మూర్తి, కృపావతి, కోర్నెలి, జానుబాబు, శ్రీనివాసరావుపాల్, జాన్ విక్టర్,ఆర్ కోర్నేలీ, సామ్యూల్, కుర్నేలి, కృపాశేఖర్, ఉపదేశులు కిరణ్ నాగేశ్వరరావు అంతోని, సంఘ నాయకులు నాగేష్, రామ్మూర్తి, మరియదళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: ఆర్జేసి కృష్ణ

**మహా శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండాల కృష్ణ దంపతులు**







ఖమ్మంకల్చరల్,ఫిబ్రవరి15 :మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్. బి ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల(ఆర్జేసి)కృష్ణ దంపతులు ఆదివారం ఖమ్మం జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలైన కూసుమంచి, తెల్దారుపల్లి శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో కృష్ణ దంపతులను ఆలయ అర్చకులు శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. తొలుత చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న కృష్ణ దంపతులు కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ఎదులా పురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి శివాలయంలో శివయ్య ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దరాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. దర్శనానంతరం గుండాల కృష్ణ మాట్లాడుతూ.. “మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను“ అని తెలిపారు. ఈ పర్యటనలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీలాద్రి నీలకంఠుని కళ్యాణ వైభోగం





**నీలాద్రి కొండల్లో ప్రతిధ్వనించిన శివనామం**

**నీలాద్రికి పోటెత్తిన భక్తజనం**

**స్వామి దర్శనం ఆలస్యంతో ఆగ్రహించిన భక్తులు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

నీలాద్రి నీలకంఠుని దర్శనానికి భక్తులు పోటెత్తారు. నీలాద్రిలో కొలువైయున్న నిలదీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నీలాద్రిలో భక్తారణ్యమై హర హర మహాదేవ భక్తుల నినాదాలతో నీలాద్రి గుట్టల్లో ప్రతిధ్వనించింది. మహాశివరాత్రి సందర్భంగా పెనుబల్లి మండలంలోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. శివనామస్మరణలతో శివాలయాలు మారుమూగిపోయాయి. తెల్లవారుజామునే శివయ్యను దర్శించి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నీలాద్రికి పోటెత్తిన భక్తులు**

నీలాద్రి స్వామివారిని దర్శించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాక పక్క రాష్ట్రం నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించారు. సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించారు. నీలాద్రి ఆలయంలో స్వామి దర్శనానికి క్యూ లైన్లో గంటలకు వేచి ఉండడంతో భక్తులు అసహనానికి గురయ్యారు. ఈ సంవత్సరం నీలాద్రి ఆలయంలో ధర్మ దర్శనం క్యూ లైన్ లేకపోవడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పది రూపాయల నుండి 300 రూపాయలు వరకు టిక్కెట్లు కౌంటర్ పెట్టి పూర్తి కమర్షియల్ గా మార్చారన్న విమర్శలు భక్తుల్లో వెల్లువెత్తాయి. వేలాదిగా తరలివస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో దేవాదాయ శాఖ విఫలమైందని గంటల కొద్ది క్యూ లైన్ లలో నిలబడవలసి వస్తుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఆధునికరించిన కోనేరు నీరు మురికి మయమైనా నీటిని మార్చకపోవడంతో భక్తులు



మురికి నీటిలోనే స్నానమాచరించాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు.

**ట్రాఫిక్ కంట్రోల్**

ఏసిపి వసుంధర యాదవ్, సీఐ ముత్తిలింగయ్య పర్యవేక్షణలో వియ్యం బంజర్ కె. వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు, అటవీ, సింగరేణి, ప్రవేట్ సెక్యూరిటీ సిబ్బంది నీలాద్రి ఆలయ ప్రవేశ రోడ్లలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పటిష్ట చర్యలతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడలేదు. నీలాద్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.

**ప్రముఖుల దర్శనం**

నీలాద్రి స్వామిని ప్రముఖులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనేరు పునర్మించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి, హైకోర్టు జడ్జి, ఎసిపి వసుంధర యాదవ్, సింగరేణి ఎండి, ఇంటిలిజెంట్ ఉన్నత అధికారి ఇతర ప్రముఖులు స్వామివారిని దర్శించారు. భారీ నీటిపారుదల కార్పోరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు నీలాద్రిలో ఉచిత పథకాన్ని ప్రారంభించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఈవో రజనీకుమారీలు, ఆలయ సిబ్బంది జాతరకు అన్ని రకాల ఏర్పాట్లను చేశారు. పెనుబల్లి కి చెందిన 250 మంది శ్రీరామసేవ సమితి వాలంటీర్లు నీలాద్రి జాతరలో స్వచ్ఛంగా తమ సేవలను అందించారు.



## బంజారాల ఆరాధ్యం సంత్ సేవాలాల్ మహారాజ్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....పెనుబల్లి మండలం సోమ్లా నాయక్ తండాలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరద్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్ భానోతు జగన్ నాయక్, గంగదేవి పాడు సర్పంచ్ రాధాకృష్ణ నాయక్, సర్పంచ్ లక్ష్మీపురం రవీందర్ నాయక్, పెనుబల్లి సర్పంచ్ ప్రసాద్ నాయక్ కోడూరుపాడు సర్పంచ్ వీరన్న నాయక్, తేజవత్ తావు నాయక్, సాంభశివరావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరావు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజని అన్నారు.

## గుండెపోటుతో రికార్డ్ అసిస్టెంట్ మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** పెనుబల్లి గ్రామానికి చెందిన రికార్డ్ అసిస్టెంట్ ఎస్.కె మదార్ (55)మృతి చెందాడు. పెనుబల్లి మండలం బీసీ కాలనీకి చెందిన ఎస్.కె మదార్ వేంసూరు మండలంలోని అడసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. గ్రామంలో సుప్రచితుడైన మదార్ ఆకస్మిక మృతితో పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు శీలం శ్రీనివాసరావు, సుంకర వెంకట నరసయ్య, తోటి సిబ్బంది నివాళులు అర్పించారు. మృతుడికి ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు.

## మధిర మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ విప్ గా కోన ధనికుమార్ కుమార్

**హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు**



మధిర, సూర్య మేజర్ న్యూస్ : విప్ అంటే ఒక రాజకీయ పార్టీ తన సభ్యులను క్రమశిక్షణతో ఉంచడానికి జారీ చేసే అధికారిక ఆదేశం. ఇది ముఖ్యమైన ఓటింగ్ సమయంలో పార్టీ నిర్ణయానికి అనుగుణంగా ఓటు వేయాలని మరియు హాజరు కావాలని సభ్యులను నిర్దేశిస్తుంది. విప్ ఉల్లంఘిస్తే సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం ఉంటుంది. పార్టీ సభ్యులు పార్టీ విధానాలకు కట్టుబడి ఉండేలా చేయటం విప్పి యొక్క ప్రధాన కర్తవ్యం. ఒక బిల్లుకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా ఓటు వేయమని సభ్యులకు సూచించుట విప్పి యొక్క ప్రధాన బాధ్యత. ప్రతి పార్టీ తమ సభ్యులలో ఒకరిని 'విప్' (చీఫ్ విప్)గా నియమిస్తుంది, వీరు ఓటింగ్ సరళిని పర్యవేక్షిస్తారు. విప్ ఆదేశాలను ధిక్కరిస్తే, ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం సభ్యులు తమ స్థానాన్ని కోల్పోవచ్చు. సాధారణంగా మూడు లైన్ల విప్ అత్యంత కఠినమైనది, ఇది తప్పనిసరిగా హాజరు కావాలని మరియు పార్టీ నిర్ణయానికే ఓటు వేయాలని ఆదేశించే అధికారం ఉంటుంది. ఇలాంటి అపూర్వ అవకాశాన్ని మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కోనాధని కుమార్ కి అప్పగించటం పట్ల పట్టణ ప్రజలు ఆర్య వైశ్యులు పలువురు అభినందించారు.

# ప్రజల హృదయాలు గెలిచిన వారే నిజమైన నాయకులు

**పదవులు కేవలం 'తోకలు' మాత్రమే:**
**సమిష్టి నిర్ణయాలతోనే మధిర పట్టణ అభివృద్ధి**
**చైర్మన్ ఎంపికపై మంత్రి కొండా సురేఖ ప్రకటన చేస్తారు**
**విప్‌గా కోన ధని కుమార్ నియామకం**
**నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్ల సమావేశం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**



మధిర, సూర్య మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, వారి కష్టసుఖాల్లో తోడుండే వారే నిజమైన నాయకులుగా గుర్తింపు పొందుతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు. పదవులు వస్తుంటాయ్...పోతుంటాయ్ "రాజకీయంలో పదవులు అనేవి శాశ్వతం కాదు, అవి కేవలం తోకల వంటివి మాత్రమే" అని భట్టి వ్యాఖ్యానించారు. నాయకత్వం అంటే కేవలం అధికారం చెలాయించడం కాదని, ప్రజల హృదయాలను గెలుచుకోవడమని హితబోధ చేశారు. తనను నమ్మి ఓటు వేసిన డివిజన్ ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చినా, 'మా నాయకుడు ఉన్నాడు' అనే భరోసా కల్పించినప్పుడే ఒక కౌన్సిలర్ విజయం సార్ధకమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్, కౌన్సిలర్లు అందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. వ్యక్తిగత నిర్ణయాలకు తావులేకుండా, పట్టణ ప్రయోజనాలే పరమావధిగా సమిష్టి నిర్ణయాలు ఉంటాయన్నారు.


**అధిష్టానం మాటే శిరోధార్యం**

మున్సిపల్ చైర్మన్ ఎంపికపై స్పందిస్తూ.. పార్టీ అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని భట్టి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. అభ్యర్థి ఎంపికలో ఎలాంటి తారతమ్యాలు ఉండవని, అర్హత, పార్టీ విధేయత ఆధారంగానే ఎంపిక ఉంటుందని హామీ ఇచ్చారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పార్టీ నిర్ణయాలను అమలు చేసేందుకు మరియు కౌన్సిలర్లకు మార్గనిర్దేశం చేసేందుకు కోన ధని కుమార్ కు విప్ జారీ చేసే అధికారాన్ని అప్పగిస్తున్నట్లు భట్టి ప్రకటించారు. గెలిచిన నూతన కౌన్సిలర్లను ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు. అదేవిధంగా ఎంతో కష్టపడి గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

# కమనీయమైన శివపార్వతుల "కళ్యాణం"

**శంభో శివ శంకరా భక్తులతో మారుమోగిన ఆలయాలు..**
**పలు ఆలయాల వద్ద మహ అన్నదానం..**





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)మహ శివరాత్రి పర్వదినాన్ని పుస్కరించుకుని ఆదివారం శివపార్వతుల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.మండలంలోని అనంతారం గ్రామంలోని స్వయంభూ రామలింగేశ్వర స్వామి ఆలయంలో,తనికెళ్ళ గ్రామంలోని చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం,పల్లిపాడు గ్రామంలోని శంభు లింగేశ్వర స్వామి దేవాలయం లో,రెడ్డిగూడెం గ్రామంలో గల రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద పీటల మీద కూర్చున్న గ్రామ పెద్దల ద్వారా శివ పార్వతుల కళ్యాణాన్ని పురోహితులతో నిర్వహించారు.అనంతారం గ్రామంలోని క్రీ,,శే,,కీసర రుక్మారెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద పార్వతి సమేత శంభూ రామలింగేశ్వర స్వామి సంస్థానం వద్ద కళ్యాణాన్ని నిర్వహించేందుకు కీసర పద్మజ రెడ్డి కృష్ణ రెడ్డి దంపతులు,పరసగాని గోవిందు జ్యోతి దంపతుల చేత పురోహితులు అనిపెద్ది యశ్వంత్ శర్మ,మోహన్ శర్మ,రమణ మూర్తి వారు కళ్యాణం నిర్వహించారు.ఉదయం 11-01నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం గణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహవాచనము రక్షాబంధనం(కంకణ ధారణ స్వామివారికి ఉపనయనము చేసి అమ్మవారిని కన్యాదానం చేసారు.పీటలమీద కూర్చున్న భక్తులతో 12.30ని,,లకు జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ చేసే ముందు మంగళ సూత్రాలను భక్తులకు చూపించి ఆశీస్సులు తీసుకొని అక్షతారోపణ తలబ్రాలు పోయించారు.కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు,భక్తమహస్రేణులకు ఆలయాల వద్ద మహ అన్నదానం ఏర్పాటు చేశారు.శివపార్వతుల కళ్యాణ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహిళ భక్తులు భారీగా హాజర కనులార తిలకించారు.పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా మౌలిక వసతులను కమిటి సభ్యులు,స్వచ్ఛంద సేవకులు ఏర్పాటు చేసారు.

# గుర్తు తెలియని మృత దేహాలకు అంత్య క్రియలు నిర్వహించిన అన్నం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

డోర్నకల్ జి అర్ పి పోలీస్ పరిధిలో ఇటీవల పాపటపల్లి దగ్గర గుర్తుతెలియని 60 సంవత్సరాల లోపు మగ వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందగా ఆ మృతదేహాన్ని రైల్వే పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినారు .ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగ భావించిన రైల్వే పోలీసులు ఈ మృతదేహాన్ని అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి సమాచారం అందించారు.మరొక ఘటనలో ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలో బోనకల్ నాగులవంచ రైల్వే లైన్ మధ్యలో చత్తీస్గడ్ రాష్ట్రుందపల్గరి జిల్లాకు చెందిన లోకేశ్వర్ సాహు రైలు ప్రయాణంలో రైలు నుండి జారిపడి మృతి చెందగా మృతదేహాన్ని ఖమ్మం జిఆర్పి పోలీసులు ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మార్చరిలో భద్రపరిచినారు మృతుడి దగ్గర ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా తండ్రిని కుటుంబ సభ్యుల్ని రైల్వే పోలీస్ వారు పిలిపించగా ఖమ్మం వచ్చి మృతదేహాన్ని చూసి గుర్తుపట్టినారు కానీ పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని చత్తీస్గఢ్ సొంత ఊరికి మృతదేహాన్ని తీసుకెళ్లే ఆర్థిక స్థోమత లేక మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని అన్నం ఫౌండేషన్ కి రైల్వే పోలీస్ వారు కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వగాఈ రెండు మృతదేహాలను రైల్వే పోలీస్ వైద్యశాల సిబ్బంది మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని ఈ రెండు మృతదేహాలను తెల్ల వస్త్రంలో చుట్టి పూల పూలదండలతో సత్కరించి గౌరవప్రదంగా నగరంలోని బల్లేపల్లి



వైకుంఠధామానికి తరలించి కుటుంబ సభ్యుల సమక్షంలో అన్నం ఫౌండేషన్ వారు దహన సంస్కారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిరాడంబర పోరాట యోధుడు గుమ్మడి నరసయ్య

**ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడికి అభినందనల వెల్లువ..**
**ఇల్లందు నియోజకవర్గంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఉమ్మడి నరసయ్య**
**నిస్వార్ధ ఎమ్మెల్యేగా ప్రశంసలందుకుంటున్న గుమ్మడి..**



**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి15ఊ మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇప్పటికీ నిరాడంబర జీవితప్రజాపోరాట యోధుడు. ఐదుసార్లు ఇల్లందు నియోజకవర్గంలో గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అని టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీఫ్ కొనియాడారు.గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చెన్నై, మైలాపూర్ భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యకు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు.డాక్టరేట్ అందుకున్న గుమ్మడిని ఆయన స్వగ్రామం టేకులగూడెం గ్రామపంచాయతీ పాలక వర్గం ఆదివారం సన్మానించింది.ఈసందర్భంగా సర్పంచ్ గుమ్మడి సందీఫ్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధిగా నీతి నిబద్ధతకు కట్టుబడి ప్రజాసేవకు గుమ్మడి నర్సయ్య అంకితమైనారన్నారు. గుమ్మడి నర్సయ్య లాంటి నాయకులు బహుఅరుదుగా ఉంటారన్నారు.గిరిజన బిడ్డ గుమ్మడి సేవలను గుర్తించి అవార్డు ఇవ్వటం అభినందనీయమన్నారుఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా నేటికీ సామాన్య రైతులా నిరాడంబరంగా జీవిస్తున్న ఆయన జీవనశైలి నేటి తరానికి ఆదర్శం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టేకులగూడెం ఉపసర్పంచ్ బిక్కసాని భాస్కరరావు,పాలకవర్గ సభ్యులు గొగ్గల కష్ణ, ముక్తి సుబ్బారావు, దోమల సీత,వేమూరి మిరియం,కోడెం రమణ, మూడు లలిత,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మకర తోరణం బహుకరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి15ఊసింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి పాల్వంచ పట్టణానికి చెందిన దోనోజు పరిపూర్ణాచారి వారి కుమారులు దేవాలయ కమిటీ సభ్యులకు మకర తోరణం తోపాటు రెండు కిరీటాలను వితరణగా అందజేశారు. శనివారం దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి,కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి,గుండోజు వీరబ్రహ్మం సమక్షంలో ఈ మకర తోరణంను స్వామివారికి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అలంకరించారు. ఈ మకర తోరణం తోపాటు రెండు కిరీటాలను 21వేల రూపాయలతో కొనుగోలు చేసి శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి దేవాలయానికి అందజేయడం జరిగిందని దోనోజు పరిపూర్ణ చారి తెలిపారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి,అద్దంకి వీరభద్రాచారిలు మాట్లాడుతూ దేవాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



# కోటిలింగాల జాతరకు పోటెత్తిన భక్తులు

**వాగులో స్నానాచరిస్తున్న భక్తులు.. శివుడి దర్శనం కోసం క్యులై కట్టిన భక్తులు పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సతీమణి**











సింగరేణి సూర్యా మేజర్ న్యూస్

సింగరేణి టకారేపల్లి ఫిబ్రవరి 15మండలంలోపోలంపల్లి గ్రామ పంచాయతీలో గల కోటిలింగాల మహా జాతర.మహాశివరాత్రిని పురష్కరించుకోని సింగరేణి మండలం కోటిలింగాలలో ఆదివారం ప్రారంభమైన జాతరకు జనం పొట్టెత్తారు.తెల్లవారుజాము నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శనంకు క్యూ కట్టారు.ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది.ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు.ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి,కామేపల్లి, గార్ల,బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు. భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు,ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు.కోటి లింగాల గర్భగుడి,108 శివలింగాల సముహం, భక్త కన్నప్ప,నాగదేవత, శివయ్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాలాకతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి.భూమి నుంచి వచ్చే భుంగ జలం కోసం భక్తులు పోటీలు పడ్డారు. అలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణిదకోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సతీమణి లలిత, కుమార్తె చందన లు హాజరైనారు.ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యేఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే సతీమణికి ఆలయ చైర్మన్ అలెంవెంకటేశ్వర్లు సీఐ ఎన్.సాగర్,ఎస్సై బైరు గోపిలు స్వాగతం ఫలికారు.ఆలయంలో ప్రత్యేక పూవ్వలు నిర్వహించారు.సీఐ ఎన్.సాగర్,ఎస్సై బైరు గోపి ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఆమె వెంట సర్పంచ్‌లు మేదరి వీరప్రతాఫ్, దారావత్ హేమలత బాలాజీ,బానోత్ హీరాలాల్,గుగులోత్ వరలక్ష్మి,అంగోత్ మత్రు,కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,గుగులోత్ భీముడు,సురేందర్ మనియార్,మల్లెల నాగేశ్వరరావు,అనీఫ్, మునీరాం తదితరులు ఉన్నారు.

## వైభవంగా బ్రహ్మంగారి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్: ఖమ్మం నగరం బోనకల్ రోడ్డు లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం మధ్యాహ్నం వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ దంపతుల కళ్యాణం, రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించారు. ఆదిదంపతులైన శివ పార్వతుల కళ్యాణం రోజునే బ్రహ్మంగారి కళ్యాణం నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి కళ్యాణం జరిపారు. మధ్యాహ్నం కళ్యాణం నిర్వహించి వేలాదిమంది భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై 5గంటల నుండి 9 గంటల వరకు స్పటిక లింగమునకు పంచామృత అభిషేకాలు, గణపతి పూజ, పుణ్యా వచనం, పంచ బ్రహ్మలు, ప్రధాన కలశ స్థాపన, మండపారాధన అనంతరం 11 గంటల 30 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ దంపతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించి అనంతరం మహ అన్నదాన వితరణ చేశారు. రాత్రి 7 గంటలకు గోవింద మాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల కళ్యాణమూర్తులకు పల్లకి నిర్వహించారు. రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించి అనంతరం లింగోద్భవం శ్రీ కాశీ విశ్వేశ్వర స్పటిక లింగానికి అభిషేకములు, భజనలు తదితర పూజా కార్యక్రమాలు ఆలయ చైర్మన్ నేలకొండ వీరాచారి, దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ నర్సింగోజు సతీష్ ఆచార్యులు, ఆహ్వాన అర్చకులు, పీఠాధిపతులు గుండోజు నాగార్జున చారి వారి శిష్యులు వేదమంత్రాలు, మేళ తాళాలు నడుమ కళ్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు.

# సమస్యలు..చిన్నవే... అయినా అభివృద్ధి లేదు? పట్టించుకునే ప్రబుద్ధులు లేరు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి15ఊ సింగరేణి మండల పరిధిలోని కోటిలింగాల జాతర గత 200 సంవత్సరాల క్రితం కోటిలింగాలతో స్వయంభుగా ఆ ఆలయం వెలసింది.లిఅంతేకాదు స్వయంభుగా వెలసిన నాటి నుండి నేటి వరకు ఆ కోటిలింగాల క్రింద నుండి నిత్యం జలధార వస్తుండడం తో అక్కడ ఒక ఏరు ఏర్పడి నిత్యం ప్రవహిస్తోంది.

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం కార్తీకమాసంలో ఈ ఆలయానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ఆ ఏటిలో స్నానం చేసి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు..ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ఆలయానికి సింగరేణి మండల ప్రజలు వెళ్లాలంటే అష్ట కష్టాలు పడాల్సిందే.

ఆలయం పక్కనే ఉన్న కోటిలింగాల ఏరుపై ఒక చిన్న బ్రిడ్జ్ నిర్మిస్తే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

ఈ సమస్య పరిష్కారానికి ఎవరూ కృషి చేయకపోవడం వలన ప్రజలు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ ఏటి పై బ్రిడ్జి లేక ఎంతో వ్యయ ప్రయాసలతో భక్తులు ఆ ఆలయానికి వెళ్లి శివయ్యను దర్శించుకుంటున్నారు.

ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీ పరిధిలోగల ఈ కోటిలింగాల ఆలయం దాదాపు 200 సంవత్సరాల క్రితం వెలసిందని అక్కడి భక్తులు చెబుతుంటారు. అప్పటినుండి పోలంపల్లి గ్రామ ప్రజలు ఆ కోటిలింగాల ఆలయానికి పందిర్లు వేసి పూజలు నిర్వహించేవారు. అంతేకాకుండా కాలక్రమేణా శాశ్వత ఆలయాన్ని కూడా నిర్మించారు.

కోటిలింగాల నుండి వచ్చే నీటిలో స్నానం చేస్తే మంచి జరుగుతుందని అప్పట్లో భక్తులు విశ్వసించేవారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సింగరేణి,కామేపల్లి,ఇల్లందు,టేకులపల్లి,గార్ల,బయ్యారం,మహబూబాబాద్,డోర్నకల్ తదితర మండలాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు.

ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు జాతర జరుగుతుంది.

కార్తీక మాసంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో ఈ ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

లిఇంతవరకు బాగానే ఉన్నా ఈ ఆలయానికి రావడానికి ఇల్లందు,మహబూబాబాద్ ప్రధాన రహదారి నుండి ఒక రోడ్డు మార్గం ఉండగా ఇల్లందు వైపు నుండి వచ్చే భక్తులు ఆ రహదారి నుండి వచ్చి దర్శించుకుంటారు.సింగరేణి మండలం నుండి వచ్చే భక్తులకు మాత్రం పేరుపల్లి నుండి కోటిలింగాల ఆలయ సమీపానికి మరో రహదారి సౌకర్యం ఉన్నా ఆలయం పక్కనే ఏరు ఉండడం వల్ల ఏరు దాటి ఆలయానికి వెళ్లడానికి ఇబ్బంది. కలుగుతోంది.దీనితో ఈ ఏరు పై నిర్మించిన చిన్న చెక్ డ్యామ్ మీదుగా,ఏరు అవతలకు వెళ్లి పొలాల్లో నుండి భక్తులు ఆలయానికి నడిచి వెళ్తున్నారు.ఈ ఏటి పై చిన్న బ్రిడ్జి నిర్మిస్తే కోటిలింగాలకు వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.ఈ చిన్న బ్రిడ్జి నిర్మించడం వలన భక్తులకు చాలా పెద్ద ప్రయోజనం జరుగుతుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి కోట్లాది రూపాయలు



కూడా అవసరం లేదు.కొన్ని లక్షల రూపాయలతో పూర్తయ్యే ఈ చిన్న బ్రిడ్జి కోసం ఎవరూ పట్టించుకోకపోవడం,గత 15 సంవత్సరాల క్రితం గుడి ఆలయానికి తూర్పు భాగంలోన వాగు పైన చెక్కలతో కట్టిన వంతెన తయారుచేసి భక్తుల్ని పంపించేవారు.ప్రమాదమని తెలిసినా భక్తుల సౌకర్యార్థం నూతన ప్రాంతం కావడంతో భక్తులు ఆ వంతెనపై శివయ్య దర్శనానికి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో ఐదు ఆరు కుటుంబాలు నీటిలో మునిగిపోయినాయి, ఆ సమయంలో అక్కడున్న భక్తులు ఈత వచ్చిన వారు వారిని కాపాడగలిగారు.15 సంవత్సరాల క్రితం నుండి ప్రింట్ మీడియా ప్రతి సంవత్సరం రాస్తూనే ఉన్నారు.అయినా పోయివ పోసిన బూడిదే. అధికారులు ఎమ్మెల్యేలు పాలకులు విస్మరించారు.రాను రాను భక్తుల తాకిడి ఎక్కువైపోయింది.గత నుండి వచ్చేటువంటి మట్టి రోడ్డుపై నుండి నాగరాజు డ్యాం పై నుండి నిచ్చర సాయంతో దిగి గుడివైపుకి రావాల్సి వస్తుంది.భక్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ స్వామివారిని దర్శించుకొని వెళ్తుంటారు. కారేపల్లి వైపు నుండి వచ్చేటువంటి మండలాల భక్తులు వేరే పని నుండి కోటిలింగాలకు రెండున్నర కిలోమీటర్ల దూరంలో కోటిలింగాల గుడి ఉంది. ఆలయానికి



చేరుకోవాలంటే రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేయాల్సిందే.ఇప్పటికైనా ఎండోమెంటల్ దేవాదాయ శాఖ వారు పట్టించుకోని ప్రభుత్వం ద్వారా ఈ రోడ్డు మార్గాన్ని,వంతెన ఏర్పాటు చేయాలని మూడు జిల్లాల భక్తులు కోరుచున్నారు.

.ఎంతోమంది ప్రజాప్రతినిధులు వస్తున్నారు పోతున్నారు.

.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోటిలింగాల ఆలయం సమీపంలో బ్రిడ్జి నిర్మిస్తే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనడంలో సందేహం లేదని ప్రజల అభిప్రాయాలు తెలియజేస్తున్నారు.భక్తుల యొక్క అభిప్రాయాలను సేకరించిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఆయన భావజాలాన్ని వెలిబుచ్చారు.



# శివనామస్మరణతో మారుమోగిన శైవా క్షేత్రం

-స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు...
-చెన్నా రాయుడు సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి, ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో ఓం నమశ్శివాయ- హర హర మహాదేవ- శంభో శంకర అంటూ శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. ఆదివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శివరాత్రి జాతర కన్నుల పండుగ సాగాయి.వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శైవా క్షేత్రం కిక్కిరిసింది.వేకువ జాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు కొంతమంది ఉపవాస దీక్ష చేపట్టి రాత్రంతా





జాగారం చేసేందుకు సన్నద్ధం చేస్తున్నారు. స్వామివారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. హోమగుండంలో ఆవు నెయ్యి, సమిధలు సమర్పించారు. వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు . అనంతరం ఎస్పీ జాతర బందోబస్తు గురించి డిఎస్పి



ఆదినారాయణతో చర్చించి, ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలపకుండా పకడ్బందీగా బందోబస్తు చేయాలన్నారు. స్వామివారిని కొత్తగూడెం ఓఎస్డి నరేందర్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు , తాటి వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రతి శివరాత్రి రోజు చెన్నా రాయుడు సేవ భక్తులు నిర్వహిస్తూ ఉంటారు, ఆ సేవలో తాటి వెంకటేశ్వర్లు, ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పాల్గొని సేవ చేశారు. అనంతరం వారు ఆలయ ప్రాంగణంలో జరిగే అన్న ప్రసాదా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు . శివరాత్రిని పురస్కరించుకొని పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు మంచినీటి సదుపాయాన్ని శ్రీ సాయి నాగేంద్ర ఎరువుల షాప్ యజమాని జంగాల శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో రాత్రి జరిగే శివపార్వతుల కల్యాణానికి మండపాన్ని పచ్చిపూలు, మిలమిట్లు కొలిపే విద్యుత్ క్రాంతులతో సుందరంగా ఆలయ సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు..

## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు

-- విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమిచాలి.
-- ఘనంగా న్యూ సాంగ్ స్కూల్ వార్షికోత్సవం.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: రేజర్ల లోని న్యూ సాంగ్ లో 22వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 గ్రామాల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించారు.చదువుతో పాటు బాధ్యతలు తెలుసుకోండి అని విద్యార్థులకు సూచించారు.సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు (విశ్వశాంతి స్కూల్ ) పసుపులేటి నాగేశ్వరరావు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే పిల్లల భవిష్యత్తు సురక్షితమని అన్నారు. విద్యార్యలు లక్ష్య సాధనకు శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమాత డా. సత్య సాయి, న్యాయవాది నాగ పుష్పావతి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.పాఠశాల అధ్యక్షుడు జైదీప్ ముఖర్జీ, ప్రిన్సిపాల్ సిల్వియా , కారస్పాండెంట్ డా. ముఖర్జీ విక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఉమున్సిపాలిటీ, చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల కోసం విప్ లను నియమించిన పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా లోని ఐదు మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నిమిత్తం విప్ లను టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించినారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ విప్ గా జిల్లా కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ విప్ గా కోనా ధనికుమార్, వైరా మున్సిపాలిటీ విప్ గా వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కల్లూరు మున్సిపాలిటీ విప్ గా జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి ,సత్తుపల్లి మున్సిపాలిటీ విప్ గా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి లను
నియమించారు.అందరు కూడా విప్ లు జారీ చేసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకో వలసినదిగా కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించిన నాయకులకు,కార్యకర్తలకు, ఓటరు మహాశయులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ధన్యవాదాలు,మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.



## వైభవంగా శివపార్వతి ల కళ్యాణం మహోత్సవాలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఆదిదంపతులైన శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు ఆదివారం కామేపల్లిలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా మందిరంలో శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం రుద్ర హోమం మూల మంత్ర హోమం భక్తులచే స్వయంగా నిర్వహి ంచారు అనంతరం శ్రీ బాల త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగణంలో అవధానులు బలగం భార్గవ శర్మ రామకృష్ణ శాస్త్రి నరసింహ శర్మ తదితరుల అర్చకులుచే భక్తుల ఓంకార నామస్మరణ మధ్య శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ దమ్మలపాటి శివాజీ సాయికుమార్ రఘు కేశ గాని నాగయ్య బండారు వీర రాఘవులు శేషారావు పోరండ్ నెప్రూ వెంకటేశ్వర్లు రవి మనోజ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టా స్వరూప రాణి ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.

వైరా రూరల్(సూర్య న్యూస్):- వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో విజయం సాధించిన బిఆర్ఎస్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణిని ఆదివారం వారి నివాసం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లక్ష్మీబాయి, ఆదూరి రాధా, ఆధూరి ప్రేమ్ కుమార్. బానోత్ రాము, కెలోత్ రసింహారావు, చాట్ల దానియేలు,దేవరపల్లి కాంతారావు,భుక్య దేవాల,మూడు ఉపేంద్ర, బారోతు సుధాకర్, పమ్మి సాయి,బానోత్ మణికంత,మురళి పాల్గొన్నారు



## వాసవీ క్లబ్ ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్);**
మహాశివరాత్రి పండుగ సందర్భంగా మణుగూరులోని కాకతీయుల కాలంనాటి శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మణుగూరు వాసవీ క్లబ్ ఆద్వర్యంలో ఆదివారం భక్తులకు ఉచిత మజ్జిగ, పులిహోర ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారస్తులు ఎస్ కె టి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్ మాట్లాడుతూ...ప్రతీ ఏడాది మహాశివరాత్రి నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఈ ఏడాది కూడా పులిహోర ప్రసాదం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పై కార్యక్రమం నిర్వహించిన మణుగూరు వాసవీ క్లబ్ ప్రతినిధులను ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఐపీసీలు బండారు నర్సింహారావు,చిట్టూరి శేషుబాబు,చిత్తలూరి రమేష్ బాబు, వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి గౌరీ శంకర్, సెక్రటరీ సముద్రాల కిషోర్, మోహన్ రావు, సంకా శ్రీనివాసరావు, దోసపాటి ధర్మారావు, కంకటాల సాయి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి ఆశ్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి




**–బంజారాలు సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలి.**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిటి ఎస్ టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, జేపీసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, కార్పొరేటర్ స్వప్న, టి ఎస్ టి టి ఎఫ్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, రాష్ట్ర సలహాదారులు రత్నాకర్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి సీతారాం, డాక్టర్ విజయకుమార్, ఇంటిలిజెన్సీ సీఐ హరి సింగ్, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు భూక్య రమేష్ రాథోడ్, కేటీపీఎస్ డీఈ మంగీలాల్, భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ బి.ఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ వీరా నాయక్, మున్సిపల్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ చౌహాన్ తదితరులు హాజరయ్యారు.అలాగే సేవాలాల్ సేన నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అటవీ అధికారులు, కేటీపీఎస్ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధులు, పోలీసు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.వక్తలు సేవాలాల్ మహారాజ్ బోధనలు, సమాజ సేవా భావం, ప్రకృతి పరిరక్షణపై ఆయన చూపిన మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. సమాజ ఐక్యత, సేవా భావం, సంస్కృతి పరిరక్షణలో ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి సందర్భంగా హరిహర నామ స్మరణతో మారు మ్రోగిన శివాలయాలు.. కిటకిటలాడిన భక్తజనం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలో ఉన్న శివాలయాలు భక్తుల హరిహర నామస్మరణతో మారు మ్రోగాయి ఈ సందర్భంగా తెల్లవారుజామున నాలుగు గంటల నుండే శివాలయాలకు భక్తులు పోటెత్తి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ క్రమంలోనే మండల పరిధిలోని ముష్టిబండ గ్రామం నుండి వడ్లగూడెం వెళ్లే దారిలో వేంచేసి ఉన్న దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పరమేశ్వరుని సన్నిధిలో వారి మొక్కులను తీర్చుకొని పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ దిశలోనే గురువాయిగూడెం గ్రామ ప్రాంతంలో ఉన్న శంకరగిరి గట్టు దుర్గేశ్వర స్వామి ఆలయంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి కాంతులతో దేదిప్యమానంగా విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు శివరాత్రి నాడు జరిగిన పూజా కార్యక్రమాలలో భక్తులతో పాటు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సతీ సమేతంగా పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

**--తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ**



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లుఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ , జనరల్ సెక్రటరీ నవూరి అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటన న్యాయవృత్తి గౌరవానికి, న్యాయపాలనకు, న్యాయవ్యవస్థకు నేరుగా జరిగిన దాడిగా పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించాలని ఫెడరేషన్ నిర్ణయించినట్లు తెలిపారు.సోమవారం ఉదయం 10:30 గంటలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లలో సంతాప సమావేశాలు నిర్వహించబడతాయని చెప్పారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు ప్రధాన ద్వారాల ముందు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టి, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే నిందితులను అరెస్ట్ చేసి, వేగవంతమైన , నిష్పక్షపాత విచారణ జరిపి, దోషులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే అమలు చేయాలని కోరారు.అలాగే మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లు, న్యాయవాదులు ఈ నిరసన కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని మోతే గ్రామంలో భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు నిర్వహించారు.ఆదివారం ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, రుద్రపారాయణాలు నిర్వహించి శివయ్యకు విశేష పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద మాజీ జెడ్పిటిసి కామారెడ్డి శ్రీలత రామ కొండారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ దంపతులు కూడా కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సిబ్బంది పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తి భావంతో శివనామస్మరణ చేశారు.మహా శివరాత్రి సందర్భంగా మోతి గ్రామం భక్తుల రద్దీతో కళకళలాడింది. మండలం మోతి గ్రామంలోని శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):–గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ భండార్ నిర్వహించడంతోపాటు సంత్ సేవాలాల్ ఆలయాల్లో పూజలు చేశారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సేవాలాల్ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమన్నారు.మండలంలోని అన్ని తండాల్లో సేవాలాల్ జయంతి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**– బాస్కెట్ బాల్ ఓపెనింగ్ లో ఎమ్మెల్యే పాయం**




మణుగూరు ఆర్ సి ; ,సూర్య (మేజర్ న్యూస్ )–యువత క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు బాస్కెట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహపూర్వక ఎంబీసీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రారంభించారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం బాస్కెట్‌బాల్ కార్యనిర్వాహకులు ఎమ్మెల్యేకి జెర్సీని బహుకరించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కూనవరం సర్పంచ్ ఏనిక శ్వేత, ఉప సర్పంచ్ కోటం మనోజ్ కుమార్,సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కూనవరం పంచాయతీ 10వ వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, క్రీడాకారులు, నిర్వాహకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# దేవతలు తేజస్వరూపులు





భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్) :-- దేవతలు తేజస్స్వరూపులని, వాళ్ళవి తేజోమయ దేహాలని, అందువల్ల వారికి హారతి రూపంలో తేజస్సుని సమర్పించడం ఎంతో ప్రీతికరమని,గంగానది గంగామాత దేవత కాబట్టి ఆమెకు గంగా హారతి ఇచ్చే సంప్రదాయం కాశీ క్షేత్రంలో విశేషంగా ఉందనీ, అదే పద్ధతిలో గోదావరీమాత కూడా దేవతా స్వరూపిణి కాబట్టి ఆమెకు కూడా హారతి రూపంలో విశిష్ట సేవను అందించాలని సంకల్పించడం ప్రశంసించదగ్గ విషయమని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు.ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదిహారతి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాయోధ్య భద్రాద్రి యందు ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడు కొలువై ఉన్న ఆభద్రాద్రి యందలి గోదావరికి హారతి ఇవ్వటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారి పుణ్య భాగ్యం అనంతమని,అటువంటి మహత్తర హారతి శివరాత్రితో కలిసి రావటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారికి అదృష్టం వర్ణింప లేనిదని, శివరాత్రి, నిత్య శివరాత్రి, పక్షశివరాత్రి ,మాస శివరాత్రి, మహాశివరాత్రి అని నాలుగు విధాలుగా ఉంటుందని, అందులో జన్మకో శివరాత్రి అనిపించుకునే మహాశివరాత్రి నాటి మహాదేవుని సేవ చాలా గొప్పదని, పరమశివుని అనుగ్రహాన్ని పొందటానికి ఇంతకు మించిన అవకాశం లేదని, గౌతమ మహాముని తపశ్శక్తి వల్ల పరమశివుని జటాజూటమునుండి వెలువడినదే గౌతమి అంటే గోదావరి అని, తనను లోకమునకు అనుగ్రహించిన పరమశివుని మహాపర్వం మహాశివరాత్రి నాడు శివ పూజతో బాటు తనకు హారతి ఇస్తే గోదావరి మాత పరమానంద భరితురాలవుతుందని, అలా పరమశివుని యొక్క ,గోదావరీ మాత యొక్క, సీతారాముల యొక్క అనుగ్రహ భాగ్యాన్ని అందరూ పొందటం కోసం సమర్పించే మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని తనివి తీర వీక్షించి జన్మ ధన్యం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం, అలాగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ విదేశాల నుండే కాక ఇతర జిల్లాల నుండి భద్రాచలం పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో నదిహారతి కార్యక్రమములో పాల్గొని భక్తి భావంతో ఉప్పొంగిపోతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ,ి మహాశివరాత్రి పర్వదినానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులనే సృష్టింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణ అర్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు.అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి నోముల అనంతరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, అనిత, సాయి కిరణ్ రెడ్డి, పులుసు సత్యమ్మ, సత్తిరాజు నాగ కుమారి, సాయి ఊహశ్రీ, బిందు మాధవి, నరసింహారావు, రాణి, పవన్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెత శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజ్ ప్రతినిధులు మరియు భక్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

- పాపకొల్లు శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు
- కాకర్ల సంతాన వేణుగోపాల స్వామి సన్నిధిలో భక్తుల కొలహాలం

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో శివ నామ స్మరణతో మార్మోగిపోయాయి.మండలంలోని పాపకొల్లు గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు.ఆలయాల్లో మామిడి తోరణం అలంకరణతో ప్రారంభమై పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఉమా సోమలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు ఉపవాసాలు చేపట్టి శివ నామస్మరణ చేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివునికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.మండలంలోని కాకర్ల పాలగుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ



రుక్మిణి సహిత సంతాన వేణుగోపాలస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఆలయ అర్చకులు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు.ఆలయాల పరిసర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటుతొ సందడి నెలకొంది.మహాశివరాత్రి సందర్భంగా బేతాళపాడు సమీపంలోని గుట్టపై సోమన్న స్వామి ఆలయంలొ శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలను జరిపేందుకు జూలూరుపాడు, సుజాతనగర్ మండలాల భక్తులు ఏర్పాట్లు చేశారు.మహాశివరాత్రి శివయ్య కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో చేరుకున్నారు.ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు.భక్తజన సందోహం నడుమ శివయ్య కళ్యాణం అంగరంగ వైభవంగా కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది.శివపార్వతుల కల్యాణాన్ని భక్తులు తిలకించారు.



## సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను స్థానిక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం బంజారా కాలనీలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాలకు చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు ఈ క్రమంలోనే ఆయన ఆశయ సాధన కోసం బంజారాలు నడుం బిగించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీను, లావుడియా బాలాజీ, పోలయ్య, లక్ష్మయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

- భక్తి పారవశ్యంతో శివ తాండవం



మణుగూరు ఆర్ సి ;సూర్య (మేజర్ న్యూస్ ) - మహా శివరాత్రి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి.మణుగూరులోని కాకతీయుల కాలంనాటి శ్రీ నీలకంటేశ్వరస్వామి ఆలయం,కొండాయిగూడెం లోని శ్రీ వైద్యనాద లింగేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు.మణుగూరు నీలకంటేశ్వరస్వామికి ఆభరణాలను తీసుకువచ్చే క్రమంలో ఆలయ అర్చకులు అద్వైత్ శర్మ భక్తి పారవశ్యంతో చేసిన శివ తాండవం అందరినీ అబ్బురపరిచింది.తెల్లవారుజాము నుండే భక్తులు పవిత్ర గోదావరి నదీ స్నానమాచరించి పరమశివుడిని దర్శించుకున్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం 16, ఫిబ్రవరి 2026

## నిజాయితీకి పట్టాభిషేకం.. ప్రజా యోధుడు" గుమ్మడి" కి గౌరవ వందనం

**– టి యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్**

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– పాల్వంచలో స్థానిక ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యూ సి ఐ) పట్టణ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది . సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు,5 సార్లు ఇల్లందుకు ఎం ఎల్ ఏ గా ఎన్నికైన అతి సామాన్య జీవితం గడుపుతూ హంగూ ఆర్భాటాలతో కాకుండా నిరాడంబరుడుగా జీవిస్తున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే అయిన గుమ్మడి నర్సయ్య లాంటి వ్యక్తిని నేటి తరం యువకులు ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలో రాణించాలని అన్నారు.నిస్వార్థ ప్రజా ప్రతినిధి, ప్రజా పోరాటాల యోధుడు,పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు,నిజాయితీకి నిలువుటద్దం అన్నారు .నేటికీ ఉద్యమమే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా, అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి



నరసయ్య కి డాక్టరేట్ పట్టాను ఇవ్వడం, చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి నుండి గౌరవ డాక్టరేట్ అందుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో"పదవులు రావచ్చు.. పోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతం."ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా, సామాన్య రైతులా, సామాన్య ప్రయాణికుడిలా బ్రతుకుతున్న మీ జీవనశైలి నేటి తరానికి ఒక గొప్ప పాఠం కావాలి అని, ఇంతటి మహనీయునికి డాక్టరేట్ ఇచ్చి గౌరవించిన చెన్నై లోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఇలాంటి గొప్ప నాయకుని రాజకీయ ప్రస్థాన సిద్ధాంతాలను భావాలను,లక్ష్యాలను ఆదర్శనీయంగా తీసుకొని నేడు యువకులు రాజకీయాలలో రాణించి, రాజకీయ ప్రక్షాళనకు నడుం కట్టాలన్నారు. మీకు ఈ గౌరవ డాక్టరేట్ రావడం, పురస్కారానికే ఒక గౌరవం! అని, అందరి ప్రియతమ జన నాయకుడు అయిన "గుమ్మడి నర్సయ్య" కి హృదయపూర్వక అభినందనలు , శుభాకాంక్షలు టి యూ సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ తరుపున తెలియచేశారు . ఈ కార్యక్రమంలో టి యూ సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ



మణుగూరు ఆర్ సి ; సూర్య (మేజర్ న్యూస్ ) – మణుగూరులోని కాకతీయుల కాలంనాటి శ్రీ నీలకంఠేశ్వరస్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామి వారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులందరికీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పులిహోర ప్రసాదాన్ని రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల ద్వారా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండీ షబనా, కోరి శ్యామల,దేరంగుల సుజత, కన్నాపురం వసంత, రెడ్డీబోయిన రేణుక, కన్నపురం శైలజ, సౌజన్య డాకూరి, లక్కీశెట్టి హేమలత, సోషల్ మీడియాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫుట్బాల్ టోర్నమెంట్ విజేత విద్యుత్ కళాభారతి పాల్వంచ టీం

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– పాల్వంచలో నిర్వహించిన కళా భారతీ ఫుట్‌బాల్ క్లబ్ సీజన్--1 జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ రెండు రోజుల పాటు ఘనంగా , విజయవంతంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌ను కె బి ఎఫ్ సి క్లబ్ వ్యవస్థాపకులు పి. సుధాకర్ రాజు , ఎం.డి. ఆరిఫ్ , యుగపతి ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా అనేక జట్లు పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీ పడ్డాయి. ప్రేక్షకుల ఉత్సాహం, ఆటగాళ్ల ప్రతిభ ఈ టోర్నమెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సీజన్--1 టోర్నమెంట్‌లో విజేతగా కె బి ఎఫ్ సి టీమ్ నిలిచి ట్రోఫీని సొంతం చేసుకుంది. రన్నరప్‌గా రుద్రాపూర్ ఫుట్‌బాల్ క్లబ్ ద్వితీయ స్థానాన్ని పొందింది. విజేతలైన రన్నరప్ జట్లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కె టి పి ఎస్ మేనేజ్‌మెంట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు . వారి సంపూర్ణ సహకారం లేకుండా ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా జరగడం సాధ్యపడేది కాదన్నారు .అలాగే స్పాన్సర్లు, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు క్రీడాభిమానులందరికీ ధన్యవాదాలు తెలిపారు .ముందు రోజుల్లో కూడా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కళా భారతీ ఫుట్‌బాల్ క్లబ్ మరిన్ని ఇలాంటి టోర్నమెంట్‌లను నిర్వహించేందుకు కట్టుబడి ఉంటుందన్నారు .



## శివాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు

ఆళ్లపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో శివాలయం సన్నిధిలు మార్మోగిపోయాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మర్కోడు గ్రామ చివరిలో కరకగూడెం వెళ్లే రహదారి పక్కన శివాలయం సన్నిధి వద్ద సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు నిర్వహించారు. మహిళలు ఏకువ జామున నిద్రలేచి తమ ఇళ్లను శుభ్రపరచుకొని నూతన వస్త్రాలను ధరించుకొని తమ తమ ఇండ్లను మామిడి వేప తోరణాలతో అలంకరించారు. తమ తమ ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ఉపవాసం ఒక్కపొద్దు ఉండి సమీపంలో ఉన్న శివాలయాల్లోకి వెళ్లి శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఇల్లెందు శివాలయం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–శివరాత్రి పర్వదినాన ఇల్లందు పట్టణంలోని శివాలయాన్నీ శివనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు ఉదయం నుండే వేలాది సంఖ్యలో ఆలయాలకు వెళ్లి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి భక్తుల జాగరణ తో శివ క్షేత్రాలన్నీ నిండిపోయాయి. స్థానిక మార్కెట్ వద్ద శివాలయంలోగల కాశి విశ్వేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని వేలాదిమంది భక్తజనం తిలకించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా గుడికి వెళ్ళనటువంటి భక్తులు ఇండ్లలోనే టీవీల ముందు కూర్చొని జాగార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నారు. పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా శివనామ స్మరణ చేస్తూ రాత్రి వరకు శివాలయంలో గడిపారు.

## జాతీయ స్థాయి టెన్నిస్ స్టార్ క్రీడాకారునిగా పాల్వంచకు పేరు తెచ్చిన అన్నం




పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శనివారం, జూబ్లీ క్లబ్ లో జరిగిన ఫైనల్స్ డబుల్, 60 విభాగంలో పాల్వంచకు చెందిన ని అన్న వెంకటేశ్వర్లు ,రాంబాబు లు విజేతలు గా నిలిచారు . అన్నం వెంకటేశ్వర్లు ఏడాది కాలంలో జాతీయస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ లలో ఆరుసార్లు విజేతలుగా నిలచారు . పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, భాస్కర్, కబీర్, వంశీ, కృష్ణారావు, కోచ్ డానియల్ రాంబాబు లతో పాటుగా ఏటీపీ సభ్యులు, తల్లిదండ్రులు అన్నం కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జన్మదిన వేడుకలు

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జన్మదిన వేడుకలు జగదంబా దేవి తుల్జా భవాని దేవాలయం కే ఎస్ పి రోడ్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమ్ల తండా బంజారా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హేమ్ల తండా కార్ భారీ రమేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ విగ్రహం హైదరాబాదులో ప్రతిష్ట చేయాలని కోరారు. జగదంబ సేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజవత్ రాములు మహారాజు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క తండాలో సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, బాలాజీ నాయక్ ,జీతా నాయాక్, దుర్గా ప్రసాద్ నాయక్, హైకోర్టు లాయర్ కుడికాలు ఆంజనేయులు, గ్రామ నాయకులు గ్రామ మహిళలు గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు.



# బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ను బెదిరించడం దుర్మార్గమైన చర్య

**– మాదిగ జేఏసీ అనుమతి లేకుండా, ఆదురీ రవి మాదిగ, ఇచ్చిన పత్రిక ప్రకటనని అనుమతించం**

**– మాదిగ జేఏసీ సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తే, సంఘం నుంచి బహిష్కరిస్తాం..**

**– మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్**



ఇల్లందు, సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)–ఎస్సీ ఎస్టీ కేసుల పేరుతో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ను బెదిరించడం దుర్గా దుర్మార్గమైన చర్య అని సంఘ నాయకులు పేర్కొన్నారు.ఇల్లందు పట్టణంలోని 22.వ వార్డుకు చెందిన, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అని చెప్పుకొని తిరుగుతున్న వ్యక్తి ఆదూరి రవి మాదిగ ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ పై తప్పుడు ఆరోపణ పేరుతో స్టేట్మెంట్ రిలీజ్ చేయడం జరిగినదనీ అన్నారు.తెలంగాణ రాష్ట్రం లోని మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజల అభిమాన నేతగా ఉన్న మడత వెంకట్ గౌడ్ అగ్రవర్ణాల కులాల చెందిన నేతలు కొందరిచ్చే ప్యాకేజీల కోసం ఆశపడి, గౌడ్ పై లేని పోనీ తప్పుడు ఆరోపణలు చేస్తూ, వారిని విమర్శించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.పూటకు ఒక పార్టీ మారుతూ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి, ఒక్కరోజులోనే మళ్లీ బడ ప్యాకేజ్ డబ్బులు తీసుకొని కక్కుర్తి పడి, మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ లో, చేరిన నీ సంగతి ఇల్లందు ప్రజలకు తెలుసునని,ప్రజాక్షేత్రంలో అయినా, ప్రజాక్షేత్రం బయటైన ఉంటూ, నిత్యం ఇల్లందు ప్రాంత ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్న, ప్రజానేత, వెంకట్ గౌడ్ ను నువ్వు విమర్శించడం సిగ్గుమాలిన చర్య, ఆయనతో నిత్యం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ వర్గాల నేతలే అధికంగా ఉంటూ, ఆయనను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఆయన నాయకత్వం పనిచేస్తూ, మనలాంటి పేదవర్గాల కుల సంఘాల నేతలు అన్నా అని ఎప్పుడు పిలిస్తే అప్పుడు నేనున్నానని చేరదీసి, ఆదుకున్న మహానేతను నువ్వు విమర్శించడం సిగ్గుమాలిన చర్యఅని అన్నారు.తెలంగాణ ఉద్యమకేరటం, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకులు, తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పీడమర్తి రవి రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ అత్యంత సన్నితులు,వారి పేర్లను మీరు ప్రస్తావిస్తూ, మాట్లాడడం సిగ్గుచేటు,నువ్వు ఏ కుల సంఘంలో పనిచేస్తున్నావో...? ఎవరి స్వలాభం కోసం స్టేట్మెంట్ స్టేట్మెంట్లు ఇస్తున్నావో..? అర్థం కాని పరిస్థితి నీకు ఉన్నది.22వ వార్డు మాజీ వార్డు కౌన్సిలర్ అంకె పాక నవీన్ కుమార్ మాదిగ పై మడత వెంకట్ గౌడ్ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు కానీ, విమర్శలు కానీ, వారి పేరు ప్రస్తావించి, ఎటువంటి పరిస్థితి చేయకున్నా, నువ్వు వెంకట్ గౌడ్ ను విమర్శించడం చాలా బాధాకరం, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో, 22.వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా కొర్లపాటి కిరణ్ మాదిగ (పత్రికా విలేఖరి) అత్యంత నిరుపేద వర్గానికి చెందిన, వీరు కౌన్సిలర్ గా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడము, మడత వెంకట్ గౌడ్ మద్దతు కోరడము, వారు వార్డు కీ వచ్చి కొర్లపాటి కిరణ్ మాదిగ ని గెలిపించాలని ప్రచారం చేయడము, 22.వార్డు ప్రజల ఆధార అభిమానాలతో, స్థానిక ప్రజలు కొర్లపాటి కిరణ్ మాదిగ ని 22.వార్డు కౌన్సిలర్ గా గెలిపించుకోవడం జరిగినది.నిరుపేద మాదిగ కులానికి చెందిన కొర్లపాటి కిరణ్ మాదిగ ను కౌన్సిలర్ గా గెలిపించినందుకు, బహుమానంగా, బడుగుల బడా నేత, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గౌరవ మడత వెంకట్ గౌడ్ అన్న పై నువ్వు అనగా ఆధూరి రవి ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపిస్తానని, బెదిరించడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నాం..పేద ప్రజల అభివృద్ధి కోసం నిత్యం కృషి చేసే, బడుగుల నేత, ప్రజానేత, మడత వెంకట్ గౌడ్ పై చేసిన తప్పుడు ఆరోపణలు ను, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే ప్రజాక్షేత్రంలో, బుద్ధి చెప్పి తీరుదామని హెచ్చరిస్తూ,మన మాదిగ సంఘాలకు, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో, డాక్టర్ పీడమర్తి రవన్న ఆదేశాల మేరకు, గౌరవ మడత వెంకట్ గౌడ్ ఆర్థిక సహాయాలు అందించిన పరిస్థితులు మర్చిపోవద్దని అర్థం చేస్తున్నాం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉన్న నా అనుమతి లేనిదే, ఎటువంటి ప్రకటన చేయకూడదని,మా అనుమతి లేకుండా ఇవ్వడం, చేస్తే మాదిగ జేఏసీ కుల సంఘం నుండి బహిష్కరించే పరిస్థితి తెచ్చుకోవద్దని తెలుపుతూ,ప్యాకేజీల కోసం, పత్రిక స్టేట్మెంట్ ఇవ్వద్దని, చాతనైతే మాదిగ జాతి అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఎప్పుడో వాట్సాప్ లో ఉండకుండా, మాదిగ జాతి అభివృద్ధి కోసం ముందుకు సాగాలని తెలుపుతూ,ఇల్లందు ప్రాంతాలలో, ఉశీడబడే దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల సంఘాలన్నీ ఏకమై, మడత వెంకట్ గౌడ్ కి తోడుగా, ఉంటామని తెలిపారు.

## కిష్టారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్.

**విజేతలు ఏ.బీ.ఎన్ డొమినేటర్స్, రన్నర్స్ 11ఫైటర్స్.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సురేష్ 11 నిర్వహించిన కిష్టారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫేస్ 2 టోర్నమెంట్లో 10 జట్టులు పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ఏ.బీ.ఎన్ డోమినేటర్స్ ప్రథమ బహుమతి గెలుపొందగా, కిష్టారం 11 ఫైటర్స్ ద్వితీయ బహుమతి సాధించారు.క్రికెట్ చివరి రోజు పోటీలో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మారోజు మారేష్ సాధించగా, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా ఎస్.డి సామ్యూల్ పాషా నిలిచారు. పోటీలో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు10 వేల రూపాయల నగదు బహుమతి కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు ప్రకటించగా, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 6 వేల రూపాయలు సురేష్11 కమిటీ జట్టు నగదు బహుమతి ప్రకటించింది. ఈ మేరకు పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ పోటీలకు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు నరకుళ్ళ అప్పారావు, గ్రామస్తులు మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, నేరేటి సుధాకర్, కండె సత్యం, నక్క రాంబాబు, మారోజు నాగరాజు, కొక్కెర గడ్డ నగేష్, పాలకుర్తి ప్రవీణ్ అధిక సంఖ్యలో క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరుపుకున్న 8 , 18 వార్డుల పుర కౌన్సిలర్లు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ పిబ్రవరి 15 : మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర్



రోడ్ లో గల శ్రీ శివాలయం (కాశ్మీర మహాదేవ క్షేత్రం) లో ఆదివారం కల్లూరు పుర 8వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ లక్కినేని రఘు 18 వ వార్డు కౌన్సిలర్ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ మేజర్ గ్రామపంచాయతీ మాజీ మహిళా అధ్యక్షురాలు లక్కినేని నీరజరఘు లు కుటుంబ సామెతగా పుల్లయ్య బంజర గ్రామంలో ఉన్నటువంటి శ్రీ శివాలయం కాశ్మీరా మహా దేవ క్షేత్రం ను దర్శించుకుని వారు ప్రత్యేక పూజల్లో నిమగ్నమైనారు అనంతరం వారు భక్తి శ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు అంబరాన్ని అంటిన్నట్టుగా వైభవోపేతంగా జరిగాయి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ మండలాలు గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకుని వారి ఆశీస్సులు పొందారు అందులో భాగంగా ఆలయ అర్చకులు నడుమ సాంప్రదాయ పూజలు అభిషేకాలు ప్రత్యేక ఆరాధనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశాయి ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్కినేని నీరజరఘు దంపతులు పెడకంటి రామకృష్ణ కుటుంబ సభ్యులు కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ కుటుంబ సభ్యులు మోర్తాల పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీఈఎఫ్ఐ ఉప కమిటీ లో ఎన్నికైన ఖమ్మం జిల్లా డిసిసిబి బ్యాంక్ మేనేజర్



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యొక్క 5వ అఖిల భారత మహిళా సమావేశం 2026 ఫిబ్రవరి 7–8 తేదీలలో కేరళలోని కోజికోడ్‌లో జరిగింది, అక్కడ మహిళా బ్యాంకర్లు బ్యాంకింగ్ రంగ సవాళ్లు, లింగ సమానత్వం మరియు కార్యాలయ సమస్యలపై అనేక రాష్ట్రాల నుండి బ్యాంకర్లు పాల్గొన్న సమావేశంలో, వివిధ రాష్ట్రాల నుండి 29 మంది సభ్యుల మహిళా ఉప కమిటీని ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా సబ్ కమిటీలో తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా డీసీసీబీ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ దుర్గాదేవి,కు అవకాశం దక్కింది. ఈ అవకాశం ఖమ్మం జిల్లా డీసీసీబీ ఎన్నికైన సందర్భంగా బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జె. అనిల్ కుమార్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల మంగయ్య. ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవి,రవీందర్, రవి, నాయకులు మల్లెల స్రవంతి, కె. శ్రీవాణి, కవిత, రీటా, మంజూష, సంతోషి, రూపావతి, భార్గవి, దివ్య, ప్రియాంక, సింధు, అశోక్, పర్వతాలు, లెనిన్, లక్ష్మణ్, రాంబాబు, రమేష్, సతీష్, రవి, భాస్కర్, రామసుందర్, జానీ మియా, రాష్ట్ర, జిల్లా నాయకులు వెంకటరామయ్య,బీఈఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీలు క్రాంతి, ప్రకాష్ పాండే, సుందర రావు, అఫ్జల్, ఆనందరావు, ఎంపీ చౌదరి, షణ్ముఖ చారి, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

## గంగా శివపార్వతుల కమిటీ ఆధ్వర్యంలో

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**భక్తులకు మహా అన్నదానం**

**వేలాదిగా తరలివచ్చిన శివభక్తులు**



కల్లూరు సూర్య న్యూస్, ఫిబ్రవరి 15:

మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో రావికంపాడు ఎన్ఎస్పీ కాలువ సమీపంలో స్వయంభువుగా వెలసిన శివయ్య ఆలయంలో శ్రీ గంగాశివపార్వతుల కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు అంభరాన్ని అంటినట్టుగా వైభవోపేతంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి ప్రసాదంతో పాటు భోజన వసతులను కమిటీ సభ్యులు భక్తులకు అందజేశారు. ఆలయ అర్చకుల సాంప్రదాయ పూజలు, అభిషేకాలు, ప్రత్యేక ఆరాధనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, శ్రీ గంగాశివపార్వతుల కమిటీ సభ్యులు, స్థానికులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివభక్తులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తి, సేవ, సామూహిక ఐక్యతకు నిదర్శనంగా ఈ మహాశివరాత్రి వేడుకలు నిలిచాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

సూర్య

సోమవారం 16, ఫిబ్రవరి 2026

# ఉపేదరికం, సంప్రదాయాలతో పోరాడండి

-ఉబాల్య వివాహాలకు ముగింపు పలకండి

ఉ లా అండ్ ఆర్డర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రసాదరావు






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అందుకు చదువు ఒక్కటే ఏకైక మార్గమని డిప్యూటీ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ ప్రసాదరావు పేర్కొన్నారు

యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఎన్ఎస్పి క్యాంపు నందు బాల్ వివాహ ముక్త్ భారత్ రథయాత్ర ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్యవివాహాలను నిరోధించడానికి బాల్య వివాహ నిరోధక చట్టం 2006ను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. అనాదిగా వస్తున్న ఈ సాంఘిక దురాచారాన్ని ఇకపై సహించవద్దు అని దీనికి ముగింపు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. పిల్లలు తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడాలని తమ కళాశాలలో పాఠశాలలో జరిగే అన్ని విషయాల పట్ల తల్లిదండ్రులతోటి చర్చించాలని తెలిపారు తద్వారా తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని చదువుకుని స్థిరపడే వరకు వివాహ ఆలోచన రాకుండా ఉండే అవకాశం ఉందని అన్నారు.

బాల్య వివాహం చేయడం వలన విద్యకు అంతరాయం కలగడం తోపాటు ఆరోగ్య సమస్యలు వస్తాయని శారీరకంగా మానసికంగా సిద్ధంగా లేని వయసులో గర్భధారణ వల్ల ప్రమాదాలు ఎక్కువ అవుతాయని తెలిపారు. విద్య లేకపోవడం వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాగే మహిళా సాధికారతకు వారి స్వప్నాలు ఆశయాలకు అడ్డంకిగా నిలిచి జీవితాన్ని మధ్యలోనే ముగింపు పలుకుతున్న సందర్భాలను గుర్తు చేశారు.

పేదరికం అజ్ఞానం సామాజిక వత్తిడి, సాంప్రదాయాలు బాల్యవివాహాలకు కారణాలు అవుతున్నాయని ఆడపిల్లలు భారం కాదని హితవు పలికారు. పేదరికం సాంప్రదాయాలతో పోరాడి బాల్యవివాహాలను నిరోధించాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని నొక్కి వక్కాణించారు. గత రెండేళ్లుగా ఎయిడ్ సేవా సంస్థ ద్వారా చేస్తున్న వివిధ కార్యక్రమాలు ను ఆయన ప్రశంసించారు. ఈ రథయాత్ర ద్వారా ఖమ్మం జిల్లాలోని ప్రతి ఒక్కరికి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించి 2030 లోపే ఖమ్మం జిల్లాలో బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

మరో అతిధి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించడానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల సంక్షేమ కమిటీ పోలీసు శాఖ స్వచ్ఛంద సంస్థల వారి సహాయ సహకారాలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడులు బాలల అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యను ప్రోత్సహించడం ద్వారా బాలల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. బాలికలు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు చదువుకున్న కళాశాలకు పేరు తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు బాలల సమస్యలను చైల్డ్ లైన్టర్ అయినట్టుగా ఫోన్ చేసి తెలపాలని అన్నారు

యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట జిల్లాలలో తమ సంస్థ ద్వారా బాల్యవివాహాల నిర్మూలనకు నిరంతరం వివిధ శాఖల సహాయ సహకారాలతో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ నందు కీలక పాత్ర పోషిస్తున్నామని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జాతీయ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి 50 మంది ఆడపిల్లలు ఒకరికి బాల్య వివాహం జరుగుతుందని 2030 లోపు బాల్యవివాహాలను 10 శాతం లోపు తగ్గించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రథయాత్ర ఈరోజు నుంచి జిల్లాలో ఉన్న 21 మండలాలలో ప్రచారం చేస్తుందని అవగాహన ద్వారానే బాల్యవివాహాలను నిర్మూలించవచ్చని తల్లిదండ్రులు ప్రజలు అధికారులు సహకరిస్తే త్వరలోనే మనం బాల్య వివాహరహిత ఖమ్మం జిల్లాను చూడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు

అనంతరం ముఖ్య అతిథి శ్రీ ప్రసాదరావు డిప్యూటీ కమిషనర్ లా అండ్ ఆర్డర్ వారి చేతులమీదుగా రథయాత్రను ప్రారంభించడం జరిగింది. అలాగే బాల్య వివాహాల నిర్మూలన కొరకై ప్రచారానికి కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు , శ్రీమతి వాణి, కోఆర్డినేటర్లు కే శ్రీనివాస్ వి రాజేష్ కళాశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ సత్య స్వరూపిణి,టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర రవీంద్ర భాస్కర్ , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## ఎదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ పదవి మాదిగలకు ఇవ్వాల్సిందే

ఉఏం.ఆర్.పి.ఎస్ జిల్లా నాయకులు కందుల బాబు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ పదవి మాదిగల కే ఇవ్వాలని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా బాధ్యులు కందుల బాబు మాదిగ డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ని మొదటి నుంచి మాదిగలు నమ్ముకుంటూ వస్తున్నారని అలాంటి వారికి గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు ఒకే వర్గానికి ఇచ్చారని జిల్లా పరిషత్ తదితర నామినేటెడ్ పదవుల్లో కూడా మాదిగలకు మొండి చేయి చూపారని అన్నారు.ఈసారి ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు అయినందున ఎస్సీ లోని మాదిగ వర్గానికి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖమ్మం జిల్లాలో తగిన ప్రాతినిధ్యం లేనందున ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్సీ మహిళలు నలుగురు గెలిస్తే ముగ్గురు మాదిగ కులమునకు చెందినవారు 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ ఆమె భర్త వెంకట్ నారాయణ గారుచిన్నప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ అధికారంలో లేని సమయంలో నమ్మిన సిద్ధాంతం కోసం కొట్లాడి పార్టీ కోసం ఎంతో చెమటోడ్చి నిలిచాడన్నారు 17 వవార్డ్ కౌన్సిలర్ గోడ్డు గొర్ల కృష్ణకుమారి ఉన్నత విద్యావంతురాలు వారి భర్త గురునారాయణ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త .21వ డివిజన్ కౌన్సిలర్ కోటమర్తి సునీత గారు ఉన్నత విద్యావంతురాలు పేరుగాంచిన కమ్యూనిస్టు కోటలో గెలిచి తన మంచితనాన్ని నిరూపించుకుంది అని ఇలాంటి చరిత్ర గల ఈ ముగ్గురి లో ఎవరో ఒకరికి చైర్పర్సన్ పదవి ఇవ్వాలని ఇచ్చి మాదిగల పక్షాన కాంగ్రెస్ పార్టీ మంత్రి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.మంత్రి పొంగులేటి రాజకీయ జీవితంలో చాలామందిని ప్రోత్సహించారని అందులో మాదిగలు ఎక్కడ కనబడరని ఈ అవకాశానైన పేద వర్గాలైన ఈ ముగ్గురిలో ఒకరికి ఇచ్చి నేను మాదిగలకు కూడా అండగా ఉంటానని భరోసానివ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జాంబవ గ్రూప్ సభ్యులు పేరెల్లి శ్రీనివాస్ మరికంటి కన్నారావు కొల్లి విద్యాసాగర్ నెమలి కిషోర్ మాతంగి అనిల్ కుమార్

బొబ్బిళ్ళ నాగరాజు వెలుతురు శ్రీనివాస్ మునగాల లాల్ బాబు బోయిన కృష్ణ గుగ్గిళ్ళ ప్రభాకర్ ఉపేందర్ శ్రీనివాసులు పాల్గొన్నారు

## శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలో శ్రీ వైద్యనాథ సామి,శ్రీ ఉత్తరేశ్వరస్వామి,శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాలలో భక్తులు కిటకిటాలాడారు.శ్రీ వైద్యనాథస్వామి దేవాలయం వద్ద భక్తులకు పులిహోరా,మజ్జిగ, మంచినీరు అందించేందుకు వివిధ సంఘాలు పోటీ పడ్డారు. భక్తరామదాసు యూత్ ఆధ్వర్యంలో 5 వేల మందికి పులిహోర, మంచినీరు,మజ్జిగ ను అందించారు.మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,సర్పంచ్ వెంకటలక్ష్మి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.యూత్ సభ్యులు జెర్రిపోతులు అంజీనీ,గుండు మహేష్. కడియాల నరేష్,అఖిల్, సిద్ధార్థ,పవన్,రోహిత్, సాయి నవీన్,బాబీ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సంత్లాల్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో భోగ్ బండార్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ లాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.మండలం లోని మంగాపురంతండా, శంకరగిరితండా తదితర గ్రామాలలో అంగరంగ వైభవంగా జరిపారు.శ్రీ మేరమ్మ తల్లి దేవాలయం వద్ద గిరిజనులు ఆటా, పాటలతో సందడి చేశారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని మంగాపురతండా లో కార్యక్రమం ను సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సంత్లాల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా,గ్రామ పెద్దలు భూక్యా వెంకటేశ్వర్లు,కోటేశ్వరరావు, మోహన్ రావు,రమణ,బోడక సుదర్శన్ రావు,రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు.



## గణపేస్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూసుమంచి లోని శ్రీ గణపేశ్వరా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు.మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా ప్రత్యేక మొక్కులు మొక్కుకున్న నాయకులు మొక్కులు తీర్చుకున్నారు .ఈ సందర్భంగా నాయకుడు నాగరాజు మాట్లాడుతూ...పరమశివుడు ప్రజలను సంతోషంగా ఉంచాలని కోరుకున్నారు.



# గోగినేని ఆకాష్ తీసిన విజ్ఞాన సాంకేతిక నేపథ్య స్వల్పచిత్రం 'లూనా'కు ప్రతిష్ఠాత్మక పురస్కారం



ఖమ్మం, ఫిబ్రవరి 15
దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపం వేదికగా వైభవంగా నిర్వహించిన న్యూఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం లో ఖమ్మం నగరానికి చెందిన యువ దర్శకుడు గోగినేని ఆకాష్ రూపొందించిన విజ్ఞాన సాంకేతిక నేపథ్య స్వల్పచిత్రం 'లూనా' ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకుంది. దేశవ్యాప్తంగా ఎంపికైన పలు చిత్రాల మధ్య 'లూనా' ప్రత్యేక గుర్తింపు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఇప్పటికే ఈ చిత్రం జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ చలనచిత్రోత్సవానికి అధికారికంగా ఎంపికై ప్రశంసలు అందుకుంది. తాజా విజయంతో దర్శకుడు ఆకాష్ సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయి చేరుకున్నాడు. తన సృజనాత్మక దృష్టి, సాంకేతిక నైపుణ్యంతో రూపొందించిన 'లూనా' ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ పురస్కారాన్ని హను రోజ్ చేతుల మీదుగా ప్రదానం చేయడం విశేషం. ప్రస్తుతం అమెరికాలో




ఉన్న ఆకాష్ తరపున ఆయన తల్లిదండ్రులు గోగినేని కిరణ్ కుమార్, హిమబిందు ఫిబ్రవరి 13న జరిగిన రెడ్ కార్పెట్ కార్యక్రమంలో పాల్గొని, 14వ తేదీన పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గోగినేని కిరణ్ కుమార్, హిమబిందు మాట్లాడుతూ, "మా కుమారుడు చిన్నప్పటి నుంచే సృజనాత్మకమైన విషయాలా పై ప్రత్యేక ఆసక్తి కనబరిచేవాడు అని . ఎన్నో సవాళ్లు ఎదురైనా తన లక్ష్యాన్ని వదలకుండా కృషి చేశాడు. దేశ రాజధానిలో పురస్కారం అందుకోవడం మా కుటుంబానికి గర్వకారణం. ఖమ్మం పేరు జాతీయ స్థాయిలో వినిపించడం ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఖమ్మం యువ దర్శకుడి ఈ విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'లూనా' చిత్రం యువతకు స్ఫూర్తినిస్తూ ఖమ్మం ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటింది.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జన్మకు సార్ధకత

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి
ప్రజలపై శివానుగ్రహం ఉండాలి
వైరా తహసిల్దార్ సురేష్ బాబు



వైరాసూర్ఆర్సీ:-- ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జన్మకు సార్ధకత లభిస్తుందని వైరా తహసిల్దార్ సురేష్ బాబు అన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో ఉన్న సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్ఆర్ఐ కొండబట్ల దీనాబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని తహసిల్దార్ సురేష్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. శివరాత్రి సందర్భంగా విప్పలమడకలో శివ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలపై శివానుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు. ప్రస్తుత పాలకవర్గం ఆధ్వర్యంలో విప్పల మడక గ్రామం ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ సురేష్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, కొల్లికొండ వీరభద్రరావు, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, ప్రవాసాంధ్రుడు కొండబట్ల దీనబాబు, కొండబట్ల పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైరా బస్టాండ్ లో భక్తులకు అన్నదాన కార్యక్రమం





అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన వనమా విశ్వేశ్వరరావు

వైరా సూర్యా ఆర్సీ: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి రోజున కీర్తిశేషులు నాళ్ళ పుల్లయ్య నాగరత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు సాంబశివరావు నిర్మల దంపతులచే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు మాజీ ఎంపీపీ కట్టాకృష్ణర్జునరావు12 వ వార్డు నూతన కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ సాంబశివరావు వారి నాన్నగారి పేరు మీద ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని అన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం ముఖ్యమైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు 400 మంది పైగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వీకరించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు లయన్స్ సభ్యులు నూకల శ్రీనివాసరావు నాళ్ల రమేష్ లత దంపతులు పాల్గొన్నారు

# సేవల్లో ప్రథములు పాస్టర్ వినోద్ కుమార్ మోదుగు

మతిస్థిమితం లేని పిల్లలకు అన్నదానం

వైరా రూరల్(సూర్య న్యూస్):- మండల పరిధిలోని పాలడుగు గ్రామానికి చెందిన పాస్టర్ వినోద్ కుమార్ మోదుగు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో గ్రామంలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం, సేవాగుణం కలిగిన వారి సహకారంతో పేదవారికి దుప్పట్లు,బియ్యం,పంపిణీ చేయడం,పూర్వ విద్యార్థుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు అందించడం వంటివి చేస్తుంటారు.అందులో భాగంగా ఈరోజు ఆదివారం స్థానిక సంఘ సభ్యుల సహకారంతో బోనకల్ మండలంలో శాంతి నిలయం లో ఉన్న 80 మంది మతిస్థిమితం లేని పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదవారికి విద్య, వైద్యం,ఆహారం,అందించడం పట్ల మనసుకు ప్రశాంతతను ఇస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజులు,పెళ్లిరోజు పురస్కరించుకొని సమాజంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ సభ్యులు,శాంతి నిలయం సిస్టర్స్ పలువురు పాల్గొన్నారు.

